

శనివారం
2-3-2024
సంపుటి : 20 సంచిక : 171
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాషాయ దళంలోకి ఎంపీ బీబీ పాటిల్
- జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ హామీతో భాజపాలో చేరిక
- కండువా వేసి ఆహ్వానించిన తరుణ్ చుగ్





సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 1(నినాదంన్యూస్): తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ జహీ రాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు పార్టీకి గుడ్ బై చెప్పగా తాజాగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా రాజీనామా చేశారు. గత కొంతకాలంగా బీబీ పాటిల్ బీజేపీలో చేరుతున్నట్లు ప్రచారం జరిగింది. బీబీ పాటిల్ లోక్ సభ ఎన్నికల్లో టికెట్ హామీతోనే పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే. లక్ష్మణ్ సమక్షంలో బీబీ పాటిల్ కాషాయ తీర్థం పుచ్చుకున్నారు.

జహీ రాబాద్ పార్లమెంటులో సిట్టింగ్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ తిరిగి అదే పార్లమెంటు నుంచి భారతీయ జనతా పార్టీ ఇక్కటిపై పోటీ చేస్తే తప్పకుండా భారీ మెజా ర్టీతో గెలుస్తాడని ఆయ న అభిమానులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నా రు. అనంతరం బీబీ పాటిల్ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు జెపి నడ్డాను కలిశారు.

**CHANGE OF NAME**

I, GUNDETI NARENDAR (Old Name), H.No.6-108, Ellampally, Saidapur(M), Godishala (PO), Karimnagar Dist-505468, T.S, have changed my name as GUNDETI NARENDER (New Name), S/o. GUNDETI VENKATA NARAYANA for all purposes.

**PASSPORT MISSING**

Syed Vajid Hussain, S/o. syed Sadaq Hussain, H.No. 14-303, Seetaram puram, Miryalaguda-508207. My Passport Number K180249 Issued Dated 21-10-1996 was lost while house shifting. If anyone finds please inform to this. Ph: 9704852849.

## మోడీ పర్యటన సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్





సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 1 (నినాదం న్యూస్ ): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటన సందర్భంగా సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ చెన్నూరి రూపేష్ పరిశీలించారు. 5న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంగారెడ్డి జిల్లాలో పర్యటించి, జాతీయ రహదారి 161ను ప్రారంభించ డంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు. అనంతరం జరిగే బహిరంగసభ కోసం పటాన్ చెర్వు మండలం, పటేల్ గూడాలోని ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాల వద్ద సభా స్థలాన్ని పరిశీలించారు. ప్రధాని రాక కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.

## మేయర్ కలిసిన నృత్య కళాకారుని చూడామనీ



కుత్బుల్లాపూర్, మార్చ్ 1 (నినాదం న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డిని ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి చూడామణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివేక చూడామణి మహా శివరాత్రి కళా ఉత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరు కా వాలని ఆహ్వానించారు.

## 220 కిలోల గంజాయి పట్టివేత



సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 1( నినాదం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు 65వ జాతీయ రహదారి ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డు పై జిల్లా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా నుంచి ముంబై తదితర ప్రాంతాలకు తరలిస్తున్న 220 కిలోల గంజాయిని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇస్నాపూర్ వద్ద పట్టుకున్నట్లు మెదక్ డివిజన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ముత్తంగి నుంచి మహేంద్ర ఎక్స్ యు వి 500. ఎం.హెచ్ 12 హెచ్ ఎన్ 6656 వాహనంలో గంజాయిని తరలిస్తున్న డ్రైవర్ చంద్రకాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా పూర్తి వివరాలు వెల్లడైనట్లు తెలిపారు. మహారాష్ట్ర సతార్ జిల్లాకు చెందిన విశాల్ దిలీప్ అనే వ్యక్తి గంజాయి సరఫరాకు సూత్రధారి అని తేలినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.

**SMFG Grihashakti** Nayi Aasha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

కార్పోరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

**స్థిరాస్తి/ఇన్వెంటరీల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని స్థిరాస్తుల అమ్మకం కొరకు 7 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)ల పేరు/ రుణ ఖాతా నెం. | స్థిరాస్తుల వివరణ | రిజర్వు ధర (రూ.లలో) / ధరావత్తు (రూ. లలో) | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం. 606107210244560 1. షేక్ సయాబ్ రసూల్, తండ్రి: శ్రీ షేక్ భాజా వలి 2. షేక్ రేష్మా బేగం, భర్త: షేక్ సయాబ్ రసూల్ 3. మెస్సర్స్ కె.బి. ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ ద్వారా షేక్ సయాబ్ రసూల్ | తెలంగాణ, హైదరాబాద్-500098, బోడుప్పల్, ఆర్.ఎస్.ఎస్. కాలనీలోని రోడ్ నెం. 3, ప్లాట్ నెం. 75 & 76 భాగము గల ఇ.నెం. 5-3/6/75/1. **ఐటముల జాబిత:** దీవాన్, సోఫా సెట్ ఎల్ ఆకారం, ఒకటి టీపాయి, 4 ప్లాస్టిక్ కుర్చీలు, 2 వాల్ ఫ్యాన్లు, 8 ట్యూబ్ లైట్లు, 5 సీలింగ్ ఫ్యాన్లు, 6 కుర్చీలతో కూడిన డైనింగ్ టేబుల్, రెమ్సన్ గీజర్, 1 చిన్న సీలింగ్ ఫ్యాన్, 1 ట్యూబ్ లైట్, ఎల్‌జి డబుల్ డోర్ ఫ్రిజ్, 4 బర్నర్ స్టవ్, 1 హెచ్‌పి సిలిండర్, 1 చిమ్నీ, ఆక్వాఫ్రెష్ వాటర్ ప్యూరిఫైయర్, 1 బెంచ్, కింగ్ సైజ్ బెడ్, 1 ఎల్‌జి ఎసి, 1 డబుల్ కార్ట్ బెడ్. | రూ. 30,000/- / రూ. 3,000/- | 11.03.2024న ఉ. 11.00 గంుల నుండి మ. 01.00 గంుల వరకు | 09.03.2024 |
| 2. | రుణ ఖాతా నెం. 606107210506400 1. ముత్యపు రఘువీర్, తండ్రి: శ్రీ రమేష్ ముత్యపు 2. ముత్యపు లక్ష్మీ, భర్త: ముత్యపు రఘువీర్ 3. న్యూ జెవిఎస్ సూపర్ మార్కెట్ దాని ప్రొప్రైటర్ ద్వారా ముత్యపు రఘువీర్ | రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మం॥, బండ్లగూడ జాగీర్ గ్రా॥, "విశాల్ నగర్ కాలనీ"లోని సర్వే నెం. 8లో ప్లాట్ నెంబ. 33 & 34లో గల "ఎ.ఎస్. హైట్స్"లోని 2వ అంతస్తులో ని ఫ్లాట్ నెం. 201. **ఐటముల జాబిత:** 3+1+1 సోఫా సెట్ (బ్లూ కలర్, 1 హావెల్స్ స్టాండింగ్ ఫ్యాన్, 1 ఎయిర్ కండీషనర్ (సుపీరియా) హాల్‌తో స్టెబిలైజర్, 1 వాక్యూమ్ క్లీనర్ (బ్లూ కలర్), 2 ప్లాస్టిక్ కుర్చీలు, కొన్ని చీరలు, కొన్ని వార్డ్‌రోబ్ గల కొన్ని కాస్మోటిక్స్ వస్తువులు, వార్డ్‌రోబ్ గల కొంత పూజా సామాగ్రి, 1 ఉషా ఐరన్ బాక్స్, 1 సీలింగ్ ఫ్యాన్, కొన్ని బకెట్లు & కొన్ని వంటగది ఉపకరణాలు, 4 బ్లాక్‌లతో పాటు దిండ్లు మరియు దుప్పట్లతో కూడిన మంచాలతో కూడిన ఒక మాస్టర్ బెడ్, టాటా స్కైతో 1 సోనీ ఎల్‌ఇడి టీవీ, పడక గదిలో 1 ఎసి ద్యూరా ఫ్రెష్, 1 క్రోమా విండో ఎసి, 1 వర్ల్‌పూల్ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్, చిమ్నీతో కూడిన 1 గ్యాస్‌టవ్ హిండ్ వేర్ (ఫోర్ బర్నర్స్), కప్‌బోర్డ్‌లు కొన్ని కిచెన్ ఉపకరణాలతో ఉంటాయి. | రూ. 33,500/- / రూ. 3,350/- | 11.03.2024 న ఉ. 11.00 గంుల నుండి మ. 01.00 గంుల వరకు | 09.03.2024 |
| 3. | రుణ ఖాతా నెం. 606107210193481 1. శ్రీమతి వేమూరి జానకీ కుమారి, భర్త: శ్రీ శ్రీరామ గోపాల్ కొండూరి 2. శ్రీరామ గోపాల్ కొండూరి | తెలంగాణ-500003, సికింద్రాబాద్, సెయింట్ మేరీస్ రోడ్డులోని ఇ.నెం. 9-4-70/1 (పాత నెం. 6301)లోని 1వ అంతస్తు. **ఐటముల జాబిత:** వాటర్ బాటిల్స్, హోల్డింగ్ పాట్, ఒక స్టీల్ బౌల్, 2 కీ బ్యాండ్ ఉపయోగించనిది, ఒకటి కెనాన్ ప్రింటర్, ఐదు ట్యూబ్ లైట్లు, 2 ప్లాస్టిక్ కుర్చీలు, ఒక సీలింగ్ ఫ్యాన్, సింగిల్ ఛార్జ్ కేబుల్‌తో కలుపుకొని రెండు డెల్ కంప్యూటర్ మానిటర్, ఒకటి ఉడెన్ టేబుల్, ఒక హెల్మెట్, ఉపయోగించని మోటార్ పంప్, మూడు బకెట్లు, ఒకటి ఫ్యాన్, స్క్రాప్ ఐరన్ మరియు ప్లాస్టిక్ కుర్చీలు, ఒక ప్లాస్టిక్ గంప, 32 ఉంబర్ వాటర్ బబుల్ బాటిల్స్, వుడెన్ టేబుల్ కరెంట్ మీటర్ విత్ ఎంసిబి బాక్స్, వాష్ బేసిన్. | రూ. 5,500/- / రూ. 550/- | 11.03.2024 న ఉ. 11.00 గంుల నుండి మ. 01.00 గంుల వరకు | 09.03.2024 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్/లింక్ (https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, అతని మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్: Girish.kumar2@grihashakti.com, శ్రీ సుశీల్ పాటిల్, అతని మొబైల్ నెం. 8828888998, ఇ-మెయిల్: Sushil.Patil1@Grihashakti.comకు సంప్రదించవచ్చును.

సం/-

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి/రంగారెడ్డి/సికింద్రాబాద్, తెలంగాణ
తేది: 02.03.2024

అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## శ్రీనివాస్ మృతదేహానికి నివాళులు



కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం న్యూస్): మాజీ టీపీసీసీ సెక్రటరీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సువ్వారి శ్రీనివాస్ శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయమును తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి సువారి శ్రీనివాస్ గృహానికి వెళ్లి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే కేపీ





### శ్రీ గజముఖ శివలింగ ప్రతిష్ఠ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం128 చింతల్ డివిజన్ రంగానగర్ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గజముఖ శివలింగ ప్రతిష్ఠ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, హనుమంతరావు, రాంప్రసాద్, సత్యనారాయణ, సతీష్, రామకృష్ణ, ఎల్లప్ప, సదానంద్, సరోజ, పద్మజా రెడ్డి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగాలను స్మరించుకొని కదలాలి

### సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం,ఎం.డి.యూసఫ్.



కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జగద్గిరిగుట్ట వ్యవస్థాపక సభ్యులు సి.పి.ఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ విద్యా సాగర్ 24వ వర్ధంతి సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర నాయకులు యేసురత్నం, ఎం.డి.యూసఫ్‌లు హాజరైనారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు, జిల్లాల వారీ బస్సులను ఏర్పాటు చేసేందుకు ,పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని, సమసమాజం స్థాపనకు పోరాడిన,తన పాటల,ఆటల ద్వారా వారు నిత్యం ప్రజా చైతన్యానికి కృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు. రేపటి తరం నిరంతరం అమరుల త్యాగాలను స్మరించుకుంటూ పోరాట పటిమను అవలంభిం చుకొని మన సమాజాన్ని బహుజన న్యాయం కోసం సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమని యువ కులు స్వచ్ఛమైన రాజకీయాల్లో పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిగురు వెంకటేష్, నారాయణ మేస్త్రి,పి.నర్సయ్య,యాదగిరి,కార్యకర్తలు సిపిఐ మండల సహాయకార్యదర్శి కత్తుల దుర్గయ్య, ఏ.ఐ.టి.యు.సి కార్యదర్శి వుజీని హరినాథ్ రావు,ఎం.సహదేవరెడ్డి, కొమ్ము వెంకటేష్, సదానందం,జానకిరామ్,ప్రజానాట్యమండలి కళాకారులు డప్పు రామస్వామి, ఇంటి వెంకటరెడ్డి,దొరవి బాబు,జల్ల వెంకటేష్,గంగాధర్ రావు,తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కులను శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఆలయ కమిటీ



కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం న్యూస్) : రాజీవ్ గృహకల్ప శివాలయ కమిటీ సభ్యులు రానున్న శివరాత్రి సందర్భంగా ఆలయానికి లైటింగ్, పెయింటింగ్ నిమిత్తం ఆలయ చైర్మన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆలయ పనులు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ శ్యామల.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆటో కార్మికుల్ని ఆదుకోవాలి

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్



కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం న్యూస్): తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లో నూతన ఆటో స్టాండ్ ఏర్పాటు సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా ఓలా, ఉబర్ లాంటి ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వల్ల ఆటో డ్రైవర్ల బతుకు దుర్భరంగా మారింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ లకు బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఫైనాన్షియల్ ఆగడాలు తట్టుకోలేక డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కోరారు. సామాజిక భద్రత కల్పించాలని ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని కార్మికులు సంఘటితంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని ఐక్యత పోరాటం నినాదంతో ముందుకు నడవాలని అన్నారు. కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఉన్న అన్ని ఆటోస్టాండ్‌కు ప్రభుత్వం ట్రాఫిక్ పోలీసులు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆటోలపై విధించిన చలాన్లు ఉపసం హరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్ కార్మికులకు సంఘీభావం తెలిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకా రాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్కే ఖలీల్ సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ నాయకులు పి అంజయ్య దేవేందర్ నగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ నాగరాజు సత్యనారాయణ జహీర్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్): మండల కేంద్రమైన నాగిల్ గిద్ద ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఒకరోజుపాఠాలు బోధించారు. తామే ఉపాధ్యాయులమన్న భావనతో నిత్యం తమతో చదువుకుంటున్న విద్యార్థులకు చక్కగా పాటలు బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ కష్టపడి ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటువిద్యార్థులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE Vth ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.**

0.S.NO. 98 OF 2024

**BETWEEN:-**
Gangavarapu Aruna and Others. ..Plaintiffs
AND
Kilari Subba Rao And Another ...Defendants

To
All concerned

**NOTICE**

Whereas the above named plaintiffs have filed above suit for declaration todeclare the plaintiffs as Legal Heirs of **LATE GANGAVARAPU SRINIVASULU** inrespect of the suit schedule property i.e the plot bearing No.31, Adm. 75 Sy.Yards (out of Adm. 150 Sq.yards,) in Sy.No.52 part, situated at NadergulVillage, Balapur Ravenue Mandal, under badangpet Municipal corporation,Ranga Reddy District, and bounded by: NORTH: Plot No. 30, SOUTH :: Plot No.32, EAST:: Plot No.24, WEST : 25' Wide Road; and the matter is posted for any claimsor objections from any concerned. Hence, if any persons is/are having any claims orobjections they may be appear before this Hon'ble court on 11-03-2024 at 10.30 AM,either in person are through on advocate duly instructed by you, with all relevantdocuments, failing which the matter will be decided on merits in ex-parte.

**// By Order of the court //**

**M/s. K. RAJ REDDYB. MADHUSUDHAN REDDY**
Advocates,
BA,BL.
#17-1-386/SN/16816/1,
S.N. Reddy Nagar,'
Sama Saraswathi GardenLane,
Champapet,
Saldabad Hyderabad-59,
Cell: 848911679

## గవర్నింగ్ అండ్ నేషనల్ బాడీ ప్రమాణస్వీకారం చేసిన హెచ్ఎంఆర్ఎఫ్

- పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో ప్రమాణం చేసిన చైర్మన్ ప్రొ. డా. దీపక్ రౌత్, సభ్యులు



కుత్బుల్లాపూర్ మార్చి 1 (నినాదం న్యూస్): తెలంగాణా ఆధారిత అంతర్జాతీయ సంస్థ హెచ్ఎంఆర్ఎఫ్ గవర్నింగ్, నేషనల్ బాడీ ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వ హించారు. ది హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్, హైదరా బాద్ అనేది సాంప్రదాయ ఔషధాల పరిశోధన, అభివృద్ధి కోసం అనేక దేశాలతో ఏకీకృతం చేయడానికి ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ సంస్థ. ఇటీవల హెచ్ఎంఆర్ఎఫ్ వారి కొత్త పాలక జాతీయ సంస్థ ప్రమాణ స్వీకారోత్సవాన్ని 25 ఫిబ్రవరి 2024న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్‌లో హెచ్ఎంఆర్ఎఫ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ డా. సుభాని షేక్, హెచ్ఎంఆర్ఎఫ్ గవర్నర్ వీరేష్ కాసాని చేత నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు శ్రీలంక నుండి ప్రొఫెసర్. డా. హెచ్. మహమ్మద్ రఫీక్, మాజీ డైరెక్టర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డా. వి. గీతా ప్రసాదిని, దక్షిణ భారత నటుడు సెల్వరాజ్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జన్ డా. ఎకె. పురోహిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ డా. ఎ.ఆర్.సమీవుల్లా (డైరెక్టర్ జనరల్), ప్రొఫెసర్ డా. దీపక్ రౌత్ (చైర్మన్), డా.ఉమాకాంత్ శర్మ (వైస్ చైర్మెన్), డాక్టర్. అనీష్ గుప్తా (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), డా. ఎం.పద్మ భాను (ప్రిన్సిపల్ సెక్రటరీ), డా. జ్యోతి గొట్టుముక్కల (చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), డాక్టర్. ఏబీఎంకె వర ప్రసాద్ (చీఫ్ సెక్రటరీ), డాక్టర్ ఫిలోమినా కె. జె. (జనరల్ సెక్రటరీ), సరోజ్ కుమార్ పట్టానాయక్ (చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్), డాక్టర్ శిల్పా దేశ్ముఖ్ (జాయింట్ సెక్రటరీ), డాక్టర్ సుఖ్వీందర్ సింగ్ (జోనల్ డైరెక్టర్), డాక్టర్ సింధూజా రవి, తెలంగాణ (సీఓఓ, తెలంగాణ), డాక్టర్ సౌకత్ అలీ (సీఓఓ, కర్ణాటక) నేషనల్ బాడీ సభ్యులు డాక్టర్ జునైద్ ఖాన్ (చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్), డాక్టర్ ఆర్. వేణుగోపాలన్ (చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్, నార్త్ ఇండియా), డాక్టర్ సుమన్ కుమార్ (జోనల్ కోఆర్డినేటర్, న్యూఢిల్లీ), డాక్టర్ వసీం అక్రమ్ బిఎస్ (జోనల్ కోఆర్డినేటర్, కర్ణాటక), డాక్టర్ మహమూద్ నవాజ్ ఖాన్ (రాష్ట్ర కోఆర్డినేటర్, తెలంగాణ), సుర్భి సురానా (జిల్లా కోఆర్డినేటర్, వరంగల్, తెలంగాణ), డాక్టర్ హర్షల టిప్నిస్ (జిల్లా కోఆర్డినేటర్, సికింద్రాబాద్, తెలంగాణ) , డాక్టర్ సహజ ఆకుతోట (మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ), డాక్టర్ గులాం హుస్సేన్ (జిల్లా కోఆర్డినేటర్, రంగారెడ్డి, తెలంగాణ), డాక్టర్ సుజాత పలివెల (జిల్లా కోఆర్డినేటర్, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్థ సాంప్రదాయ ఔషధ అభివృద్ధి ప్రారంభంపై దృష్టి సారించింది. ఇది క్రియాశీల విధానాలను అభివృద్ధి చేయడంలో, కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడంలో సభ్య దేశాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఉన్నది. ఇది జనాభా భద్రత, సమర్థత జీవన నాణ్యతతో ఆరోగ్యంగా ఉంచడంలో సాంప్రదాయ ఔషధం పాత్రను బలోపేతం చేస్తుందనీ వివరించారు.

www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
2-3-2024
సంపుటి : 20 సంచిక : 171
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మేడిగడ్డలో చిన్న సమస్య ఏర్పడింది



- భూతద్దంలో చూపి రాజకీయం చేస్తున్నారు
- రైతులను మాత్రం కాపాడండి: కెటిఆర్

హైదరాబాద్, మార్చి1 (నినాదం న్యూస్) : మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను శుక్రవారం భారాస నేతల బృందం పరిశీలించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన 2వ పేజిలో..

# చిరస్మరణీయుడు శ్రీపాద



మోహన్ పూసాల....

*ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుని చిరస్మరణీయుడయ్యారాయన... అడవుల్లోంచి నడకదారి కూడా కష్టంగా ఉన్న సమయంలో రోడ్లను నిర్మించి ప్రజల గుండెల్లో గూడు సాధించుకున్న నేత. అనేక గ్రామాలకు కరెంటు తెచ్చి వెలుతురు పంచిన(పరిచయం చేసిన) మహానాయకుడు. ప్రభుత్వ స్థలాలను పేదలకు పంచి వారికి దేవుడిలా మారాడాయన... ప్రత్యర్థి నాయకులు సైతం లేచి నమస్కారం పెట్టేంతగా అభిమానం సంపాదించుకున్న మంచి మనిషి. ఆయనే మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు.. ప్రగతికి చిరునామాగా పేరుగాంచిన శ్రీపాద రావు అనూహ్యరీతిలో అన్నల తూటాలకు బలయ్యారు.*
*ఆ మంచి నేతకు నేడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నది.*
*ఈ క్రమంలో 'నినాదం' స్పెషల్ స్టోరీ...*



- పల్లెల ప్రగతి నేతగా గుర్తింపు
- ప్రజల మనసుల్లో దేవుని తీరు
- ఎల్లంపల్లికి ఆయన పేరు
- నేడు 87వ జయంతి
- అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వ నిర్ణయం



నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో సీనియర్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ప్రస్తుత భూపాలపల్లి జిల్లా ధన్వాడ గ్రామంలో జన్మించి, న్యాయవిద్యనభ్యసించారు. శ్రీపాదరావు మొదట పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించారు. అనతి కాలంలోనే రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా ప్రజలకు సేవలందించారు. తరువాత మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు. 2

**ప్రజా నేతగా...**మార్చి 2, 1935లో కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు శ్రీపాద రావు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్‌లో పుట్టిన ఆయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలో చదివారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్‌గా కొన్ని రోజులు పని చేశారు. ఆ తరువాత న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలం పుతో ఎల్.ఎల్.బి. పూర్తి చేసి ప్రాక్టీసు ఆరంభించారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్‌గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద స్నేహితుల అండదండలతో రాజకీయం రంగం లో అడుగు పెట్టారు. మొదటిసారి సర్పంచ్‌గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్‌ఎంబి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఆ ఛైర్మన్ ఎన్నిక ఎంతో ఉపకరించింది. గత నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని



## చెప్పిందే చేస్తాం... చేయగలిగేదే చెప్తాం

- ఇచ్చిన హామీలను అమలు చేసిచూపుతాం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

ఖమ్మం,మార్చి1(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభు త్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముది గొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. మిగతా 2వ పేజిలో..



## బిఆర్ఎస్‌కు మరో ఎంపి షాక్

బిజెపిలో చేరిన జహీరాబాద్ ఎంపి పాటిల్

పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా చేశారు. ఇప్పటికే నాగర్ కర్నూలు ఎంపి రాములు బిజెపిలో చేరారు. తాజాగా మరో ఎంపి చేరారు. మిగతా 2వ పేజిలో..

## దొంగే..దొంగా అన్నట్లుగా ఉంది

- కాళేశ్వరంపై బిఆర్ఎస్ వాదనలు తప్పు
- పిల్లర్లు కుంగితే ఏమీ జరగలేదని అంటారా
- మండిపడ్డ టిజెఎస్ అద్యక్షుడు కోదండరామ్



దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ వైఖరి ఉందని టీజేఎస్ చీఫ్ కోదండరాం వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మిడియాతో మాట్లాడుతూ.... మూడు పిల్లర్లు కుంగినా... మేడిగడ్డ పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ధ తప్పన్నారు. 2

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారారు. 2

## బెంగళూరులో భారీ పేలుడుతో ఉలిక్కిపాటు




- రామేశ్వరం కేఫ్‌లో పేలిన బాంబు
- ముగ్గురు కేఫ్ సిబ్బందికి గాయాలు
- బ్యాగులో ఉంచి పదార్థాలతో పేలుడు
- రంగంలోకి దిగిన ఎన్ఐఎ

*బెంగళూరులో భారీ పేలుడు సంభవించింది. ఒక్కసారి జరిగిన ఘటనతో నగరం ఉలిక్కిపడింది. రాజాజీనగర్ ప్రాంతంలోని రామేశ్వరం కేఫ్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.* మిగతా 2వ పేజిలో..

## మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

మంత్రి ఉత్తమ్ కుమార్ ఆగ్రహం



మిగతా 2వ పేజిలో..

## దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్



- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

హైదరాబాద్, మార్చి1 (నినాదం న్యూస్) : మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై మిగతా 2వ పేజిలో..

## ప్రయాణం ఉచితమాయె మాకు మాత్రం అందకపాయె



గర్రెపల్లి స్టేజి వద్ద సుల్తానాపూర్ వెళ్లుటకు వేచిచూస్తున్న విద్యార్థులు, మహిళలు

- పెద్దపల్లిలో పల్లెల్ని చూడని పల్లె వెలుగులు
- ఫ్రీ బస్సు పథకానికి నోచుకోని మహిళలు
- కలగానే బస్సుడిపో, ఎమ్మెల్యే సాబ్ జర దేఖో
- ఆర్టీసీ బస్సులకోసం అనేక గ్రామాల మహిళలు, విద్యార్థులు

పెద్దపల్లి, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల్లో మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రమంతా ప్రవేశపెట్టారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సు ల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. కానీ ఈ పథకం అందని గ్రామాలు పెద్దపల్లి నియో జకవర్గంలో అనేకమున్నాయి. మిగతా 2వ పేజిలో..



వివిధ గ్రామాలకు ప్రయాణీకులను తరలించేందుకు జెండా చౌరస్తా వద్ద నిలిచి ఉన్న ప్రయివేటు ఆటోలు

## కుంగిన పిల్లర్లను సరిచేయడమే సాంకేతికత

- ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం
- నీటిని ఉపయోగించుకకుండా విమర్శలు సరికాదు
- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి
- మేడిగడ్డకు బయలుదేరిన బిఆర్ఎస్ బృందం

ప్రపంచంలోనే అతి గొప్ప లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 5 వందలు 6 వందలు మీటర్ల లోతునుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప పథకం అని.. ప్రాజెక్టులు పూర్తి చేసి వలసలు ఆపినట్లు తెలిపారు. 86 పిల్లర్లలో 3 పిలర్లు కుంగాయని.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులో కూడా సంకేతిక లోపాలు ఉంటాయి సరిదిద్దుకోవాలంటూ కోరారు.




హైదరాబాద్, మార్చి1 (నినాదం న్యూస్) :కాంగ్రెస్‌కి కౌంటర్‌గా చలో మేడిగడ్డ చేపట్టింది బీఆర్ఎస్. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డకు బయల్దేరి వెళ్లింది బీఆర్ఎస్ బృందం. కేటీఆర్, హరీష్‌తోపాటు రెండు వందల మందికి పైగా ముఖ్యనేతలు, ఇరిగేషన్ నిపుణులు ఈ టీమ్‌లో ఉన్నారు. మేడిగడ్డ, మిగతా 2వ పేజిలో..

## సంపాదకీయం

# తప్పుచేసిన వారే అరచి గీపెడతారు !

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బిఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు.ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తదాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్దతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచు కొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రామల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ డానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా ఎదురుదాడి పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్లగొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది.పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు..లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

# కోటి ఇళ్ళల్లో వెలుగులివ్వనున్న సూర్యఘర్



75,021 కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసే ప్రధాన మంత్రి-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్ర మంత్రివర్గం ఫిబ్రవరి 29 నాడు ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 22 జనవరి 2024న ప్రకటించారు.

ఉద్దేశ్యం మరియు లక్ష్యాలు :
సామాన్య మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించడమే ఈ కొత్త పథకం ఉద్దేశం. ఇళ్లల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ని ఏర్పాటు చేయడం ద్వారా 1 కోటి మంది ప్రజల విద్యుత్ బిల్లు ఖర్చులను సున్నాకి తగ్గించడం ఈ పథకం లక్ష్యం. భవిష్యత్తులో ఇతర వనరుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం కూడా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన లక్ష్యం.

ఈ పథకం గురించి....
ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రయోజనం 2 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు అందించబడుతుంది. దీని కింద పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఇళ్ల పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. ప్రజల ఇళ్ల విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 300 యూనిట్ల వరకు వినియోగదారుడు ఉచితంగా వాడుకోవచ్చు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చు. కొంతమంది సంక్షేమ సంఘాలు బృందాలుగా ఏర్పడి 500 కిలోవాట్ల వరకు గ్రూప్ టాప్ సోలార్ సిస్టంను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పథకం 2023-24 నుండి 2026-27 వరకు నాలుగేళ్లలో అమలవుతుంది. 2025 కల్లా కేంద్ర కార్యాలయాలు అన్నింటి పైన ఇటువంటి వ్యవస్థను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. ప్రతిపాదిత పథకం వల్ల రెసిడెన్షియల్ సెక్టార్‌లో రూఫ్‌టాప్ సోలార్ ద్వారా 30 గిగావాట్ సౌర సామర్థ్యం అదనంగా 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. 3 కిలోవాట్ వ్యవస్థ ఒక ఇంటికి సగటున 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదు. ఈ పథకం 75,021 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి 1 కిలోవాట్ సిస్టమ్‌కు 30,000 రూపాయలు, 2 కిలోవాట్ సిస్టమ్‌కు 60,000 రూపాయలు మరియు 3 కిలోవాట్ లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు 78,000 రూపాయలు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుంది . మిగిలిన మొత్తానికి ఎటువంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకు నుండి రుణం పొందవచ్చును. ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఇవ్వబడే గణనీయమైన సబ్సిడీల నుండి భారీ రాయితీతో కూడిన బ్యాంకు రుణాల వరకు ప్రజలపై ఎటువంటి వ్యయ భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ధారిస్తుంది. అన్ని వాటాదారులను జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌లో విలీనం చేస్తారు. ఇది మరింత సౌకర్యంగా ఉంటుంది. ఈ పథకంనకు పునరుత్పాదక ఇంధన సేవా సంస్థ (రెస్కో -ఆర్ ఇ యస్ సి ఒ ) ఆధారిత మోడళ్లకు చెల్లింపు భద్రత కోసం ఒక భాగాన్ని మరియు అలాగే ఆర్టియస్ వినూత్న ప్రాజెక్టుల కోసం నిధిని అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను స్వీకరించడానికి రోల్ మోడల్‌గా వ్యవహరించడానికి ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ పథకాన్ని అట్టడుగు స్థాయిలో ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, పట్టణ స్థానిక సంస్థలు మరియు పంచాయతీలు తమ అధికార పరిధిలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ప్రోత్సహించబడతాయి.

ఉపయోగాలు :
ఈ పథకం ద్వారా, గృహాలు విద్యుత్ బిల్లులను ఆదా చేయగలవు మరియు డిస్కమ్‌లకు మిగులు విద్యుత్‌ను విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందగలవు. దీని ఫలితంగా రూఫ్‌టాప్ సిస్టమ్‌ల యొక్క 25 సంవత్సరాల జీవితకాలంలో 720 మిలియన్ టన్నుల కార్బన్డయాక్సైడ్ సమానమైన ఉద్గారాలను తగ్గించవచ్చు. ఈ పథకం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. సుదూర ప్రాంతాలు మరియు విద్యుత్తు చాలా ఖరీదైన రాష్ట్రాల్లో నివసించే ప్రజలు ఈ పథకం యొక్క పూర్తి ప్రయోజనం పొందబోతున్నారు.

కొత్త ఉద్యోగాలు సృష్టి :
ఈ పథకం తయారీ, లాజిస్టిక్స్, సరఫరా గొలుసు, అమ్మకాలు, సంస్థాపన మరియు ఇతర సేవలలో దాదాపు 17 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఉపాధి కల్పనకు దారి తీస్తుంది.

జనక మోహన రావు దుంగ
అధ్యాపకుడు
శ్రీకాకుళం, 8247045230

# చంద్రయాన్-3 ఆవిష్కరణలు



భారత్ పంపిన చంద్రయాన్- 3 మిషన్ స్పేస్ క్రాఫ్ట్‌లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు చంద్రుడిపై 10 రోజుల పాటు డేటా, ఫోటోల సేకరణ జరిపి వాటిని పరిశీలన కోసం భూమికి పంపాయి. ల్యాండర్-రోవర్‌లు పని చేయడానికి అవసరమైన బ్యాటరీలు ఛార్జ్ అవడానికి సూర్యరశ్మి అవసరం. దక్షిణ ధ్రువంపై పగటి సమయం ముగియడంతో గత ఏడాది సెప్టెంబర్ తొలి వారంలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను ఇస్రో స్లీప్ మోడ్‌లోకి పంపింది. తిరిగి సెప్టెంబర్ 22వ తేదీన సూర్యోదయం అయ్యే సమయాన రెండూ తిరిగి యాక్టివ్ అవుతాయని ఇస్రో శాస్త్రవేత్తలు ఆశించారు. ల్యాండర్ చంద్రుడిపై దిగిన క్షణం నుంచి విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు తీసిన చిత్రాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇస్రో సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అందజేసింది. ఈ చిత్రాలు చాలా మంది భారతీయుల్లో సరికొత్త ఆసక్తిని రేకెత్తించాయి. కొంత మంది మాత్రం ఈ సమాచారం ప్రాముఖ్యత ఏంటి, అవి ఎందుకు ఉపయోగపడతాయని ఆన్‌లైన్‌లో పరిశోధనలు ప్రారంభించారు. దీంతో నాసా పూర్వపు శాస్త్రవేత్త, ఢిల్లీకి చెందిన స్పేస్ ఎడ్యుకేషన్ సంస్థ కో ఫౌండర్ మిలా మిత్రా జాతీయ మీడియా సంస్థలతో మాట్లాడుతూ అనేక ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. ప్రజ్ఞాన్ రోవర్‌ను స్లీప్ మోడ్‌లోకి పంపే కొన్ని గంటల ముందు ప్రజ్ఞాన్ రోవర్ 100 మీటర్లు (328 అడుగులు) పైగా ప్రయాణించింది. ఇంకా కొనసాగుతోంది అని ఇస్రో ట్వీట్ చేసింది. ప్రజ్ఞాన్ సెకనుకు 1 సెంటీ మీటర్ వేగంతో 6 చక్రాలతో చాలా దూరమే ప్రయాణించింది. దీని ప్రాముఖ్యాన్ని మిత్రా వివరిస్తూ, ఎవరూ ఎక్కువగా అన్వేషించని దక్షిణ ధ్రువ ప్రాంతంలో సంచరిస్తూ, బిలాల్లో పడిపోకుండా సురక్షితంగా రోవర్ ప్రయాణం చేసింది అని వెల్లడించారు. ఈ సందర్భంగా రోవర్‌కు అమర్చిన చక్రాలకు సంబంధించిన ప్రత్యేక అంశాలను మిత్రా వివరించారు. రూకర్ బూగీ అని పిలిచే మెకానిజాన్ని ఇందులో వినియోగించారు. అంటే ఆరు చక్రాలు ఒకేసారి కదలవు. దీని వల్ల రోవర్‌పైకి కిందకు కదిలేందుకు వీలవుతుంది. కానీ, ఒకవేళ లోతైన బిలంలో పడిపోతే పైకి రాలేకపోవచ్చు. అందువల్ల రోవర్‌ను నేలపై ఉన్న బిలాల చుట్టూ వెళ్లేలా చేయడం, లేదంటే దిశ మార్చుకునేలా చేయడం ముఖ్యం. కమాండ్ సెంటర్ నుంచి శాస్త్రవేత్తలు రోవర్‌కు అమర్చిన కెమెరాల ద్వారా, అక్కడ నేలపై ఏముందో గమనిస్తూ రోవర్‌ను ముందుకు నడిపించారు. రోవర్ ఆటోమేటెడ్ కాదు. అది పంపే చిత్రాలను ఆధారం చేసుకుని, కమాండ్ సెంటర్ నుంచి నియంత్రించారు. రోవర్ పంపే ఫోటోలు కమాండ్ సెంటర్‌ను చేరుకోవడంలో కాస్త ఆలస్యం అవుతుంది. ఎందుకంటే ప్రజ్ఞాన్ రోవర్ సమాచారాన్ని మొదట విక్రమ్ ల్యాండర్‌కు పంపుతుంది. ల్యాండర్ దానిని ఆర్బిటర్‌లోకి పంపుతుంది. ఆర్బిటర్ భూమికి చేరవేస్తుంది అని ఆమె తెలిపారు. కాబట్టి, ఆదేశాలు రోవర్‌ను చేరే సమయానికి అది బిలానికి కొన్ని అడుగుల దూరంలో మాత్రమే ఉంది.అయితే ప్రజ్ఞాన్ రోవర్ రెండు బిలాల మధ్య నుంచి సురక్షితంగా ప్రయాణం చేసి, కమాండ్ సెంటర్‌కు వేగంగా సమాచారం పంపిందని మిత్రా వివరించారు. ల్యాండర్ విక్రమ్‌కు అమర్చిన ప్రోబ్ చంద్రుడి ఉపరితలంపై ఉన్న మట్టితో పాటు, 10 సెంటీమీటర్ల లోతులో ఉన్న మట్టిని కూడా పరిశీలించింది. ఆ తరువాత తొలి దశ సమాచారాన్ని సేకరించి కమాండ్ సెంటర్‌కు పంపింది. ఈ సమాచారంలో చంద్రుడి ఉపరితలంపైనా, నేలలోపలఉన్న ఉష్ణోగ్రతల్లో గణనీయమైన వ్యత్యాసాలు కనిపించాయి. ఉపరితలంపై ఉష్ణోగ్రత 60 డిగ్రీలు ఉండగా, లోతుకు వెళ్లే కొద్దీ భారీగా పడిపోయింది.80 మిల్లీమీటర్ల లోతున ఉష్ణోగ్రత -10 డిగ్రీలకు పడిపోయింది. చంద్రుడిపై ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటాయని నాసా ఇంతకు ముందే ప్రకటించింది. ఆ ప్రకారం పగటిపూట చంద్రుడి భూమధ్య రేఖ సమీపాన ఉష్ణోగ్రత 120 డిగ్రీల సెల్సియస్, రాత్రి వేళ -130 డిగ్రీలు సెల్సియస్ పడిపోతుంది. శాశ్వతంగా సూర్మరశ్మి పడని బిలాల్లో ఉష్ణోగ్రత 250 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. ఉష్ణోగ్రతల్లో ఉన్న ఈమార్పు చాలా కీలకమైనది మిత్రా అన్నారు. లూనార్ రిగోలిత్గా పిలిచే ఈ చంద్రుడి మీది మట్టిని మంచి ఇన్సులేటర్‌గా చెప్పవచ్చని అన్నారు. దీని ద్వారా ఏం తెలుసుకోవచ్చంటే వేడి, చలి, రేడియేషన్లను నిరోధించేందుకు ఈ మట్టిని ఉపయోగిస్తూ స్పేస్ కాలనీలను నిర్మించవచ్చు. అంతేకాకుండా, నేలలోపల నీటి ఉనికి ఉందనడానికి ఇది ఒక సూచన అని అన్నారు.చంద్రుడి దక్షిణ ధ్రువపు ఉపరితలంలో ఉన్న మూలకాల ఉనికిని తెలుసుకునేందుకు రోవర్ లేజర్ డిటెక్టర్‌ను అమర్చారు. ఈ లేజర్ డిటెక్టర్ ద్వారా ఉపరితలంలో అల్యూమియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్ మూలకాలు ఉన్నాయని గుర్తించారు. అన్నిటికన్నా ముఖ్యమైనది సల్ఫర్ ఉనికిని నిర్ధారించడమేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తొలిసారిగా చంద్రుడి ఉపరితలంలో సల్ఫర్ ఉనికిని గుర్తించామని ఇస్రో పేర్కొంది. చంద్రుడిపై సల్ఫర్ ఉనికి గురించి 1970లలోనే తెలుసు. అయితే, రోవర్ చంద్రుడి నేలపై ఉన్న ఖనిజం లేదా స్ఫటికంలోని భాగంలో ఉన్న సల్ఫర్‌ను కాకుండా, చంద్రుడి ఉపరితలంపైనే సల్ఫర్ ఉన్నట్లు గుర్తించడం అద్భుతమైన విషయంగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. మట్టిలో సల్ఫర్ ఉనికిని కనుక్కోవడం వివిధ కోణాలలో కీలకమైన అంశం. సాధారణంగా అగ్నిపర్వతాలనుంచే సల్ఫర్ వెలువడుతుంది. దీనిని బట్టి మనకు చంద్రుడి ఆవిర్భావం, భౌగోళిక పరిస్థితులు, పరిణామక్రమంపై సమాచారం తెలుస్తుందిఅని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఇది మాత్రమే కాకుండా సల్ఫర్ కనిపించడమంటే చంద్రుడి ఉపరితలంపై నీటి ఉనికికి ఒక సూచిక.సల్ఫర్ సహజ ఎరువు. ఇక్కడ మరో మంచి విషయం ఏంటంటే చంద్రుడిపై సహజంగా మొక్కలు పెరగడానికి సల్ఫర్ పని కొస్తుంది. ప్రకంపనలను రికార్డు చేసి విశ్లేషించే సామర్థ్యం ఉన్న ఇల్సా (%ళూూూ%) అనే పరికరాన్ని విక్రమ్ ల్యాండర్‌లో అమర్చారు. ఇది విక్రమ్ ల్యాండర్‌తో పాటు, రోవర్ కదలికలు, కార్యకలాపాల సమాచారాన్ని కూడా విశ్లేషిస్తుంది. చంద్రుడి నేలలోని మార్పులను గమనించే ఇల్సా పరికరం ఒక విశేషమైన ఘటనను రికార్డు చేసింది. అదే చంద్రుడిపై ప్రకంపనలకు ప్రధాన కారణం.ఈ సంఘటనకు చాలా ప్రాధాన్యత ఉంది.దీనికి చాలా వివరణలు, విశ్లేషణలు కూడా చాలా ఉండొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బహుశా అంతరిక్ష శిథిలాలు, గ్రహకలం, ఉల్క వంటివి చంద్రుడి ఉపరితలాన్ని బలంగా ఢీ కొట్టడం వల్ల ఈ ప్రకంపనలు ఏర్పడి ఉండొచ్చు. లేదంటే సహజంగానే ఏర్పడి ఉండవచ్చు. 1970ల తర్వాత నమోదైన తొలి ప్రకంపనగా దీన్ని భావించవచ్చు. చంద్రుడి ఉపరితలం కింద ఏముంది? భౌగోళిక స్థితి ఎలా ఉంది? అన్న విషయాలను పరిశోధించేందుకు ఇది ఉపయోగపడవచ్చు.

# గ్రామాల్లో, పట్టణాలలో శునకాల బెడద

గ్రామ సింహాలుగా పేరు తెచ్చుకున్న వీధి కుక్కలు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో హల్ చల్ చేస్తున్నాయి .ఒంటరిగా వున్న పిల్లల భరతం పడుతూ వున్నాయి.పోయిన సంవత్సరము అంబర్ పేట లో వీధి కుక్కల దాడిలో నాలుగు ఏళ్ల బాలుడు ప్రదీప్ మృతు వాత పడడం సంచలనం సృష్టించింది. కాజీపేట లో కూడా ఇదే విధంగా జరిగింది.కుక్కలను చూసి భయపడి పరుగెత్తిన బాలుడిని మరీ వెంట పడి కొరికి చంపాయి .గతం లోకూడా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి .2016 ఫిబ్రవరి 12 న కుషాయిగూడ లో పది సంవత్సరాల బాలిక కుక్కల దాడిలో చని పోయింది. 2020 న ఆగస్ట్ నెలలో లంగర్ హౌస్ లో ఆరు గురు చిన్నారులను కుక్కలు విచక్షణా రహితంగా కరిచాయి.ఇలా రాజధాని మాత్రమే కాక వరంగల్ నగరం లో పట్ట పగలు ముప్పయి మంది మీద వేరు వేరు ప్రదేశాలలో కరిచి గాయాల పాలు చేశాయి..ప్రతీ రోజు ఏదో ఒక ప్రాంతం లో ఈ ఘటనలు ఎన్నో జరుగుతూ వున్నాయి. సంబంధిత అధికారులు,పాలకులు పట్టించు కోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి .గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు పది ఏను లక్షల కుక్కలు వున్నట్లు తెలుస్తోంది.వీని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వందల కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది .ఒక్కో శు నకం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం రూ .2000 ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో,పట్టణాలలో,నగరాలలో శునకాల బెడద తీవ్రంగా ఉంది. ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో గ్రామ సింహాలు అనగా శునకాలు సంచరిస్తూ ఆ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.పట్టణాలలో కూడా ఇదే పరిస్థితి. ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో వాటి సంతతిని రెట్టింపు చేసుకుంటూ గ్రామ ప్రజల జనాభాతో సరి సమానంగా శునకాల సంఖ్య పెరుగుతుండడంతో ఆయా గ్రామాల,పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిన్న పిల్లలు ఇంటి నుండి బయటకు రావాలన్నా, పాఠశాల విద్యార్థులు ఇళ్ల నుండి పాఠశాలకు రావాలన్న ఈ శు నకాల ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా శునకాల కాటుకు అనేకమంది బలి అయి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. గ్రామపంచాయతీ మరియు ఆయా మున్సిపాలిటీలు కార్పొరేషన్లు శునకాల నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్న అవి సత్ఫలితాలు ఇవ్వడం లేదు. గ్రామాల్లో ప్రజలు శునకాల దాటికి తట్టుకోలేక చేతిలో కర్రలు పట్టుకొని తిరిగే పరిస్థితి దాపురించింది. గ్రామంలో ఒక వీధి నుండి మరొక వీధికి నడుచుకుంటూ వెళుతున్న వ్యవసాయదారులు,వివిధ పనుల నిమిత్తం వెళుతున్న వారిని వెనుక నుండి వచ్చి వారి మీద దాడి చేయడం జరుగుతుంది. చిన్నపిల్లలు మాత్రం కుక్కల భయానికి బయటికి రావడం లేదు. రాత్రి వేళలో మాత్రం ఒక ప్రదేశంలో గుంపుగా చేరి విపరీతమైన శబ్దాలతో అరుస్తూ ఆయా గ్రామ ప్రజలకు నిద్ర భంగం కలిగిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు రహదారుల మీద వెళుతుంటే వారిని వెంబడించి కూడా కరుస్తున్న సంఘటనలు కో కొల్లలు.ఆ భయానికి వాహనదారులు ద్విచక్ర వాహనాలను వదిలి ప్రమాదాలకు గురి అవుతూ వున్నారు.అనేక శునకాలకు పిచ్చి కుదిరి అరవడం, పిక్క పట్టి లాగడం చేస్తూ వున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది మరియు మున్సిపాలిటీ కార్పొరేషన్ సిబ్బంది ఆయా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలలో శునకాలకు టీకాలు వేయించి లేదా వాటి సంతతి ఉత్పత్తి కాకుండా వీనికి శస్త్ర చికిత్సలు చేయాలని శునకాల బారి నుండి ఆయా గ్రామాల ప్రజలను పట్టణ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వము మీద, అధికారుల మీద ఎంతైనా ఉంది.ప్రతీ గ్రామ పంచాయతీ ,నగర పంచాయతీ, కార్పొరేషన్ లలో కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వున్న. కుక్కల నియంత్రణకు స్టెరిలైజేషన్ చేయాలి.తల్లి దండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అంబర్ పేట లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలి అని మనవి.

కామిడి సతీశ్ రెడ్డి,
సామాజిక విశ్లేషకులు
జయశంకర్ భూపాలపల్లి జిల్లా..
9848445134

# బ్రాహ్మీముహూర్తం అంటే ఏమిటి?

మంత్ర సాధనకు ఆ సమయం ప్రశస్తమైనదని చెబుతారు ఎందుకు? శ్రీధర్, సిద్దిపేట తెల్లవారుజామున 3 గంటల 20 నిమిషాల నుంచి 5 గంటల 40 నిమిషాల మధ్యకాలాన్ని బ్రాహ్మీముహూర్తం అంటారు. మనిషికి జ్ఞానాన్ని అందించే అద్భుతకాలం బ్రాహ్మీముహూర్తం. తెల్లవారుజామున 3 గంటల 20 నిమిషాల నుంచి 5 గంటల 40 నిమిషాల మధ్యకాలాన్ని బ్రాహ్మీముహూర్తం అంటారు. మనిషికి జ్ఞానాన్ని అందించే అద్భుతకాలం బ్రాహ్మీముహూర్తం. సాధారణంగా ప్రతిగంటకు గ్రహహోర మారుతుంది. అంటే క్షితిజ రేఖ దగ్గర ఆ గ్రహం కనిపిస్తుందని అర్థం. హోరాకాలానికి అధిదేవత అయిన గ్రహం మనం చేసే పనులను నిర్దేశిస్తుందని జ్యోతిషం చెబుతున్నది. తెల్లవారుజామున బ్రాహ్మీముహూర్తంపై ఏ గ్రహాల ప్రభావమూ ఉండదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు సైతం అతీతమైన సర్వ చైతన్యమయమైన అమ్మవారి శక్తిమాత్రమే ఈ కాలంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఆ శక్తికి రూపగుణాలు ఉండవు. అది శుద్ధ చైతన్యం. కేవలం జ్ఞాన స్వరూపం. అందుకే తెల్లవారుజామున నేర్చుకున్న విద్య హృదయానికి హత్తుకుంటుంది. బాగా జ్ఞాపకం ఉంటుంది. ఏకాగ్రత కుదురుతుంది. వాక్‌శుద్ధి కలుగుతుంది. అందుకే, చదువుకు, జపసాధనలకు బ్రాహ్మీముహూర్తాన్ని మించింది లేదని పెద్దలు చెబుతుంటారు.



ఆధ్యాత్మికం

## కుంగిన పిల్లర్లను సరిచేయడమే సాంకేతికత

అన్నారం బ్యారేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్ బృందం.. అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ..కాళేశ్వరంలో మొత్తం196 స్కీంలు.. ఉన్నాయి మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నా తామెన్నడు బ్లేమ్ చేయలేదన్నారు. కడియం ప్రాజెక్టు రెండు మార్లు తెగిందని.. అలా అని ఇప్పుడు మెడిగడ్డ కేవలం కుంగింది.. తెగలేదంటూ వివరించారు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టొద్దన్నారు. వచ్చే వర్ష కాలం కల్లా సుందిళ్ళ, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్లో నీటిని నింపాలంటూ డిమాండ్ చేశారు. గతం లో 40 ఏండ్లు అయినా ఒక్కో దగ్గర ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. కానీ తాము కాళేశ్వరం మూడు ఏండ్లలో పూర్తి చేసినట్లు తెలిపారు. రైతు బంధు గతి లేదు ఇప్పటికి మూడు సార్లు పెండింగ్ లో పెట్టారంటూ కాంగ్రెస్ పై ÷ర్ అయ్యారు. నిజాలను నిగ్గుతేల్చి.. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ పర్యటనకు ముందు కేటీఆర్ తెలంగాణ భవన్ దగ్గర మాట్లాడారు. మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ పేర్కొన్నారు. రిపేర్లు చేస్తే సరిపోయేదానికి ఇంత రాద్ధాంతం ఎందుకు? వర్షాకాలంలో ప్రాజెక్ట్ కొట్టుకుపోవాలని కాంగ్రెస్ అనుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధ్యత మరచి రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవాలు చెప్పడానికే మా ఈ చలో మెడిగడ్డ పర్యటన అన్న కేటీఆర్.. రైతు ప్రయోజనం ముఖ్యం కాదు రాజకీయ ప్రయోజనం కాంగ్రెస్ పార్టీకి కావాలంటూ ÷ర్ అయ్యారు. ఇవ్వాల చేస్తున్న మొదటి పర్యటన తర్వాత అన్ని ప్రాజెక్టు లు పర్యటిస్తామన్నారు. రిపేర్ చేయడానికి ఇబ్బంది ఏంటని.. భాద్యుల పై చర్యలు తీసుకోవాలని.. రైతులను బలి చేయొద్దంటూ కోరారు.

## దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి..మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్ లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

## దొంగే..దొంగా అన్నట్లుగా ఉంది

**హైదరాబాద్, మార్చి1 (నినాదం న్యూస్) :** ప్రణాళిక, నాణ్యత, నిర్వహణ, డిజైన్ లోపం వల్లే పిల్లర్లు కుంగిపోయాయన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయిందని బీఆర్ఎస్ వితండవాదం చేస్తోందన్నారు. సాగు నీరు, ఇంజనీరు వ్యవస్థ సంక్షోభానికి గురైందన్నారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసం కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని మండిపడ్డారు. మార్చిన డిజైన్‌లకు సీడబ్ల్యూసీ అనుమతి తీసుకోలేదన్నారు. పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినా పట్టించు కోలేదన్నారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదని... భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. రాష్టాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్ళడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం తప్పిదాలపై బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సిద్దమా? అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో మార్చి 10న చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ చర్చకు తెర లేపిందని... చర్చకు టీజేఎస్ ముగింపు ఇస్తుందన్నారు. ఊరు ఊరు తిరిగి బీఆర్ఎస్ బండారం బట్టబయలు చేస్తామన్నారు.

# చిరస్మరణీయుడు శ్రీపాద



ప్రజానాయకునిగా ఎదిగారు. దీంతో 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం నేపథ్యంలోనూ శ్రీపాద విజయం సాధించారు. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ ఉమ్మడి అభ్యర్థి పై సంచలన విజయం పొందారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయన.., శాసనసభ స్పీకర్ గా నియమితులై విమర్శకులతో సైతం ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యత నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయి . ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలైనా ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. గెలిచిన తన ప్రత్యర్థి పై ఇస్టారీతిన విమర్శలు చేయకుండా,హుందాగా వ్యవహరించారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే క్రమంలోనే 1999 ఏప్రిల్ 13 న అన్నలు తుపాకి తూటాలతో ఆయన్ని విగత జీవిని చేశారు.

**విమర్శకు గురైన కాల్పులు...** ప్రజా నేతగా వెలుగొందుతున్న శ్రీపాదరావుపై నక్సల్స్ జరిపిన కాల్పులు అప్పట్లో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. అభివృద్ధి కాముకుడిగా, ప్రజలు మెచ్చిన నేతగా పేరు సంపాదించిన శ్రీపాదరావును కాల్చి చంపడం వల్ల ప్రజల్లో అన్నలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దుర్మార్గులను, రౌడీలను, ఇన్ఫార్మర్ల పేరిట హతమార్చే అన్నలు శ్రీపాదరావును చంపడం ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఒక్క మంథని ప్రాంతంలోనేకాక రాష్ట్రమంతటా నక్సలైట్ల పై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కాగా శ్రీపాద రావును బుచ్చి పంతులు అని ఆ ప్రాంత ప్రజలు పిలిచేవారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో మహానేత శ్రీపాదకు అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది.ఆ ప్రజా నేతకు 'నినాదం' కుటుంబం సైతం నివాళి అర్పిస్తున్నది.

## ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

### రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు

హైదరాబాద్,: నగరంలో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. అయితే దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంతమయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.



## మేడిగడ్డలో చిన్న సమస్య ఏర్పడింది


మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు, రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ అధికార పార్టీ దుష్ప్రచారం చేయడం సరికాదు. పగ, కోపం ఉంటే రాజకీయంగా మాపీ తీర్చుకోండి. రైతులు, రాష్ట్రంపై వద్దని కెటిఆర్ అన్నారు. 1.6కి.మీ బ్యారేజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నట్లుగా అధికార పార్టీ నేతలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. వాటిపై మేం రాజకీయాలు చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకొని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాంమని కెటిఆర్ తెలిపారు. రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలి. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్భుద్దితో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి.

## బెంగళూరులో భారీ పేలుడుతో ఉలిక్కిపాటు

**బెంగళూరు:** ఈ పేలుడులో ముగ్గురు కేఫ్ సిబ్బందితో పాటు ఒక కస్టమర్ కు గాయాలయినట్లు సమచారం. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. సిలిండర్ పేలడం వల్లే మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రెస్టారెంట్‌లోని ఓ బ్యాగ్‌లో ఉంచిన వస్తువుకు పేలుడు స్వభావం ఉందని, అది పేలిపోయి ఉంటుందని భావిస్తున్నారు. సమచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది స్పాట్ కు చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తు న్నారు. మరోవైపు.. నగరంలోని 44 ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు ఇ-మెయిల్ లో పేర్కొన్నారు. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బస్వేష్‌నగర్, యలహంక, సదాశివనగర్ సహా బాంబు బెదిరింపు వచ్చిన అన్ని పాఠశాలలకు బాంబు స్క్వాడ్‌లను పంపించారు. విద్యార్థులను, సిబ్బందిని వెంటనే పాఠశాల నుంచి ఖాళీ చేయించారు. మేము ఇ-మెయిల్ లో పేర్కొన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. తనిఖీ చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఇంకా అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకోలేదని అని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర్ వెల్లడించారు. 24 గంటల్లో మెయిల్ పంపిన వారిని పట్టుకుంటామని, ఈ ఘటనను సైబర్ క్రైమ్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వివరించారు. టెక్నాలజీ హబ్ బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ లో జరిగిన ఘటనకు బాంబు పేలుడే కారణమని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య న్నారు. కేఫ్ ఆవరణలో ఒక కస్టమర్ వదిలివెళ్లిన బ్యాగ్‌లోని పేలుడు పదార్థమే ఇందుకు కారణమని, సిలెండర్ పేలుడు కాదని రామేశ్వరం కేఫ్ వ్యవస్థపాకుడు నాగరాజ్ తనకు తెలిపినట్టు చెప్పారు. ఈ ఘటనలో కేఫ్ సిబ్బంది ఒకరు గాయపడ్డారన్నారు. ఇది చాలా స్పష్టంగా బాంబు పేలుడు కేసుగా తెలుస్తోందని, దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమాధానం చెప్పాలని తేజస్వి సూర్య డిమాండ్ చేశారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లంచ్ సమయంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు కేఫ్ సిబ్బంది సహా తొమ్మిది మంది గాయపడ్డారు. దీంతో ఘటనా స్థలికి పోలీసు టీమ్‌తో పాటు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చేరుకుంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. పేలుడు అనంతరం ఎలాంటి మంటలు చెలరేగకపోవడంతో గ్యాస్ సిలిండర్ పేలినట్టు కనబడటం లేదని చెబుతున్నారు. పేలుడుకు ఐఈడీనే కారణమా అనే విషయంపై శాంపిల్స్ సేకరిస్తున్నామని, కేఫ్‌లో ఉంచిన బ్యాంగులోనే ఐఈడీ ఉంచారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కర్ణాటక పోలీస్ చీఫ్ అలోక్ మోహన్ తెలిపారు. దీనిపై హోం డిపార్ట్‌మెంట్ అధికారికంగా సమాచారం ఇస్తుందని చెప్పారు. కాగా, పది సెకెండ్ల వ్యవధిలో రెండు పేలుళ్లు జరిగిన తనకు సమాచారం వచ్చినట్టు కేఫ్ కో-వ్యవస్థాపకురాలు దివ్వ రాఘవేంద్రరావు తెలిపారు. వంటగదిలో ఎలాంటి పేలుడు జరగలేదన్నారు. కస్టమర్స్ చేతులు వాష్ చేసుకునే ప్రాంతంలో పేలుడు జరిగిందని, బహుశా అక్కడ ఉంచిన బ్యాగ్‌లో పేలుడు పదార్థం ఉండొచ్చని చెప్పారు. గాయపడిన వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం లేదని కూడా ఆమె తెలిపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పేలుడు జరగ్గానే అక్కడకు చేరుకున్నామని, నల్లటి పొగ కనిపించిందని, ఐదారుగురు గాయపడటంతో వారిని సమీప ఆసుపత్రికి తరలించారని సబరీష్ కుండలి అనే స్థానికుడు తెలిపారు.

### కేంద్ర ప్రభుత్వానికి రూ.2,441 కోట్ల డివిడెండ్ చెక్కును

## అందజేసిన ఎల్ఐసి ఆఫ్ ఇండియా




**న్యూఢిల్లీ, మార్చి1 (నినాదం న్యూస్) :** ఎల్ఐసి ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్, సిద్ధార్థ మొహంతి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖా మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వారికి మధ్యంతర డివిడెండ్‌గా రూ.2441,44,91,124/- చెక్కును సమర్పించారు. కాగా డాక్టర్ వివేక్ జోషి, సెక్రటరీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ, GOI, M P తంగిరాల, అడిషనల్ సెక్రటరీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు ఎల్ఐసి నార్త్ జోన్ జోనల్ మేనేజర్ J.P.S.బజాజ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీనగర్ గిఫ్ట్ సిటీలో 'ఎల్ఐసీ ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్'ని కూడా నిర్మలా సీతారామన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రపంచ స్థాయిలో, ప్రపంచ వ్యాప్తంగా తమ భీమా మరియు ఆర్థిక సేవలను అందించడానికి నిబద్ధతతో ఈ వ్యూహాత్మకంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఎల్ఐసి తెలిపింది.

## చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఫికేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్టంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్టాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

**హైదరాబాద్, మార్చి1 (నినాదం న్యూస్) :** మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమిషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయసలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్‌కు మరో ఎంపి షాక్

**న్యూఢిల్లీ, మార్చి1 (నినాదం న్యూస్) :**ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు. ఆయన బీజేపీలో చేరడంతో సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు పాటిల్ ఎంపీగా గెలుపొందారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ హైకమాండ్‌పై బీబీపాటిల్ అసంతృప్తితో ఉన్నారు. కేసీఆర్ తీరుపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాషాయ పార్టీలో చేరితేనే తనకు రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని భావించిన బీబీపాటిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా.. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంపై ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్(ఓఖ ఒజీలీపజీని) స్పందించారు. బీబీ పాటిల్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని లక్ష్మణ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మోడల్ నచ్చి నేతలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి రోజుకో వికెట్ కోల్పోతుందని చెప్పారు. ఆ పార్టీ రెక్కలు తెగిన పక్షిలా తయారైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బయటకు కత్తులు దుస్తున్నట్లు నటిస్తూ బీజేపీ బలోపేతన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీజేపీ బలోపేతన్ని అడ్డుకోలేవని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రయాణం ఉచితమాయె

## మాకు మాత్రం అందకపాయె

అందుకు కారణం ఆయా గ్రామాలకు ఇప్పటివరకు బస్సు సౌక ర్యాలు లేకపోవడమే. ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణారావు గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో పెద్దపల్లి నియోజ కవర్గంలో బస్సు డిపో ఏర్పాటుకు ఎంతగానో పోరాడినా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కారణంగా సాధ్యం కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి ఆయనే మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం, రాష్ట్రం లోనూ వారి ప్రభుత్వమే ఉండటం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతి సన్నిహితుడుగా గుర్తింపు ఉన్న దరిమిలా పెద్దపల్లి బస్సు డిపో పై స్థానికుల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. డిపో అందుబాటులోకి వచ్చి బస్సు సదుపాయం ఖచ్చితంగా లభిస్తుందని నియోజకవర్గం లోని అన్ని గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

**పేరుకే జిల్లా ప్రయాణ సౌకర్యంలో డొల్ల...** ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలం దరికీ ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిం చినా నియోజకవర్గంలోని ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట, లోకపేట, సుల్తానాపూర్, ర్యాకల్ దేవ్ పల్లి, బురహాన్ మియాపేట్ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. జూలపల్లి మండలంలోని నాగుల పల్లి, కొనరావుపేట్, గ్రామాలకు సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి, నీరుకుల్ల, నారాయణపూర్, కొదురుపాక, కందునూరిపల్లె, దేవునిపల్లి గ్రామాలకు సైతం సౌకర్యం లేక ప్రజలు ప్రైవేట్ వాహ నాలను ఆశ్రయించి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవే కాక కాల్వశ్రీరాంపూర్ లక్ష్మి పురం, ఉషన్న పల్లి, ఆశన్న పల్లి, మడిపల్లి, జాఫర్ ఖాన్ పేట, జగ్గయ్య పల్లె ఓదెల మండలం లోని హరిపురం, తండా, కొమిరే, పిట్టల ఎల్లయ్యపల్లి, రూపునారాయణ పేట, పెద్దపల్లి గౌరెడ్డి పేట, ముత్తారం లాంటి చాలా గ్రామాలకు నేటి వరకు బస్సు సౌకర్యం లేదు. వీటిని పరిగణలోకి తీసుకుని ప్రజల కు బస్సు సౌకర్యం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర మంతా మహిళలు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని పొందుతుంటే తామేం పాపం చేశామని ఆయా గ్రామాల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మహాలక్ష్మి పథకం కోసమైనా జిల్లాలోని సదరు గ్రామాలకు బస్సును నడిపించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. పల్లెలకు ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచి పల్లె వెలుగు బస్సులను గ్రామాలలో పరుగులెత్తించాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు. మరి దీనిపై స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**న్యూఢిల్లీ, మార్చి1 (నినాదం న్యూస్) :**ఈడీ కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ అప్రూవర్ గా మారగా తాజాగా సీబీఐ కేసులోనూ అప్రూవర్ గా మారడానికి రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలకంగా వ్యవహరించిన దినేశ్ అరోరా, శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే అప్రూవర్లుగా మారగా తాజాగా మాగుంట రాఘవ సైతం అప్రూవర్ గా మారడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో రాఘవులు అప్రూవర్ గా మారడం సంచలనంగా మారింది. డిల్లీ ఈ కుంభకోణంలో మాగుంట పాత్ర ఉన్నట్లు ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లు, పలువురి రిమాండ్ అప్లికేషన్లలో ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలకు రూ.100 కోట్ల మేర సౌత్ గ్రూపు ముడుపులు చెల్లించినట్లు ఈడీ ఆరోపి స్తోంది. ఈ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, కవిత, అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెబుతోంది. సమీర్ మహేంద్రుకు చెందిన ఇండోస్పిరిట్స్ కంపెనీలో రాఘవ్‌కు 32.5 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ గుర్తించింది. మద్యం విధానం రూపకల్పనలో భాగంగా జరిగిన పలు సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కూడా సమావేశాలు జరిగాయని, వాటికి అరుణ్ పి÷-లళై, కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు హాజరైనట్లు పేర్కొంది. ఆయన నివాసంలో ఈడీ, సీబీఐ సోదాలు కూడా నిర్వహించాయి. ఆయా హోటళ్లలో జరిగిన సమావేశాలు, రూపకల్పనలో భాగస్వామ్యం, సౌత్ గ్రూపు వ్యవహారాలు, ఇతర నిందితులతో సంబంధాలు, ముడుపుల చెల్లింపు, నగదు లావాదేవీలపై ఈడీ ప్రశ్నించింది. గతంలో చాలా కాలం పాటు ఈడీ కేసులో జైల్లో ఉన్నారు మాగుంట రాఘవ్ రెడ్డి. మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైఎస్ జగన్ టిక్కెట్ నిరాకరించడం.. పార్టీ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడంతో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాగుంట రాఘవరెడ్డి ఈ సారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన చెబుతున్నారు. అయితే ఇంత వరకూ చంద్రబాబునాయుడ్ని కలవలేదు. గతంలో కాంగ్రెస్ లో ఉండేవారు.. తర్వాత టీడీపీలో చేరారు. ఓ సారి టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు . తర్వాత వైసీపీలో చేరి ఎంపీ అయ్యారు. మాగుంట కుటుంబం చాలా కాలం రాజకీయాల్లో ఉన్నా.. వారిపై ఎప్పుడూ స్కాం ఆరోపణలు రాలేదు. కానీ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు మాత్రం మెడకు చుట్టుకుంది. మాగుంట కుటుంబానికి పెద్ద ఎత్తున మద్యం కంపెనీలు ఉన్నాయి.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**





**కారేపల్లి, మార్చి 01 (నినాదం న్యూస్):** అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 52మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ఆడపిల్లల కళ్యాణానికి తల్లిదండ్రులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల కిశోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్,ఎంపీడీవో జి సురేందర్,ఆర్ ఐ నరసింహారావు,ఎస్సై రాజారాం, నాయకులు రామ్మూర్తి నాయక్, గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్ (టోనీ), లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



**ఆళ్లపల్లి మార్చి 1 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి నూతన తాసిల్దారుగా రంగు రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తాసిల్దార్ అనూష, ఆర్ఐ సోయం రామయ్య, బుల్లిబాబు, రెవెన్యూ సిబ్బంది పట్టు శాలువలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ సర్వేరు శిరీష, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, శివాజీ ,రాము, శ్రీలక్ష్మి, అటెండర్లు లక్ష్మణ్, అప్పయ్య, దామోదర్, చేయినిమాన్ శ్రీనివాసు, వీఆర్ఏలు ప్రవీణ్, కనికరమ్మ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వస్తాం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01( నినాదం న్యూస్)** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి పార్టీ 370 పైగా ఎంపి స్థానాలను గెలుచుకుని హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి విజయ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా టీకాలు అందించి ప్రజల యోగ క్షేమాలే తన యోగ క్షేమాలుగా మోడీ భావించారని అన్నారు . రామ మందిర నిర్మాణం నరేంద్ర మోడీ సంకల్పంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు .భారతదేశం ఆర్థిక శక్తిగా ఎదగాలంటే మరోమారు మోడీ విజయం సాధించాలని పేర్కొన్నారు . రానున్న పార్లమెంటు ఎన్నికలలో లక్ష మెజారిటీతో నల్లగొండ బిజెపి అభ్యర్థిని గెలిపించి పార్లమెంటు పంపాలని కోరారు. అనంతరం బిజెపి శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు.

# సిసి రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





- అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, మార్చి 1 (నినాదం న్యూస్) :** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో ఎన్ఆర్ఈజి ఎస్ నిధులు15 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం విశ్వనాథపల్లిలో ఎస్ టి ఎస్ డిఎఫ్ నిధులు రెండు కోట్ల 80 లక్షల నిధులతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు హామీలలో నాలుగింటిని అమలుపరిచామన్నారు. మరికొద్ది రోజులలోనే మరో రెండు సంక్షేమ పథకాలను అమలుపరుస్తామన్నారు. అనంతరం అధికారులతో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకు న్నారు. పలువురి నుండి విజ్ఞాపనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల కిశోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు వద్దే అజయ్‌బాబు,ఆలోతు ఈశ్వరి నందరాజ్, నాయకులు బానోతు రాంమూర్తి నాయక్, తోటకూరి రాంబాబు, వద్దే నరసయ్య,తలారి చంద్ర ప్రకాష్,బానోత్ దేవులా నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్,సురేందర్ మానియర్, మేదరి టోనీ, గూగులోతు బీముడు, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,భానోత్ హిరాలాల్ నాయక్,ధరావత్ భద్రు నాయక్,ధారావత్ వినోద్ నాయక్, గద్దం వెంకటేశ్వర్లు, తోటకూరి శోభారాణి, హలావత్ ఇందిరా జ్యోతి,బోడ సేట్ రామ్,గుగులోతు నాగవేణి, ఎంపీడీవో జి. సురేందర్,తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్,ఏఈ వాసు, విశ్వనాథపల్లి స్పెషల్ ఆఫీసర్ ఎండి హబీబ్,గ్రామ కార్యదర్శి సీమశ్రీ, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలకు సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మధు మోహన్



**మహేశ్వరం, మార్చి 1 ( నినాదం న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ లోని 12వ వార్డులో ఉన్న జడ్.పి. హెచ్. ఎస్ హైస్కూల్ సందర్శించిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధు మోహన్ స్థానిక కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సి పాలిటీ పాఠశాలలో బాత్రూమ్స్ పైకప్పు ఊడిపోయిందని, ప్రహరీ గోడ కూలిపోయిందని పాఠశాల ప్రిన్సిపాల్ కు తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల కోసం స్కూల్లో నిర్వహించిన మాక్ ఎలక్షన్లో తీరును విద్యార్థుల సమక్షంలో పరిశీలించారు. ఈ ఎలక్షన్ కార్యక్రమం ద్వారా విద్యార్థు లకు ఎలక్షన్లలో ఓటు ఎలా వేయాలని అవగాహన కలుగుతుందని దానివల్ల ఓటు హక్కును విధిగా వినియోగించుకోవడానికి వారికి ఈ ఎలక్షన్ ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్మన్ తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ వ్యాప్తంగా మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంటిఎస్ వారికి తెలిపారు. గతవారం రోజులుగా ప్రారంభంలో రెండో వార్డులో మంచినీరు రాక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయమై శుక్రవారం రావిరాల రెండవ వార్డులో ఉన్నటువంటి వాటర్ ట్యాంకు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఏఈ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్‌లో భాగవత కథా సప్తాహం



**అల్వాల్, మార్చి 1 (నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణంలో టెంపుల్ అల్వాల్ లో గల ప్రసిద్ధ క్షేత్రం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఎనిమిది రోజులపాటు జరుగు శ్రీమత్ గీతా జ్ఞాన యజ్ఞము, శ్రీమత్ భాగవత కథ సప్తహంకు అంకురార్పణ చేశారు. ఈనెల 29 వ తేదీ నుండి మార్చ్ 7వ తేదీ వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఏకాదశితో మొదలై 7 మార్చ్ న రుక్మిణి కళ్యాణం తో పరిపూర్ణమైతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మహా క్రతువు లోక కళ్యాణం కోసం జరుపుతున్నట్లు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయము భగవద్గీత భక్త సమాజము, అల్వాల్ బ్రాహ్మణ సంఘము, అల్వాల్ వైశ్య సంఘము, అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, రామాంజనేయ ట్రస్టు అల్వాల్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ మహా క్రతువులో శాస్త్రుల రఘురాం శర్మ, పెద్ది రమేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లి గ్రామంలో ఘనంగా సమ్మక్క సారలమ్మ మినీ జాతర


**ఖమ్మం, మార్చి 1 (నినాదం న్యూస్) :** పాపటపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శుక్రవారం శ్రీ సమ్మక్క సారక్క గుడి పూజారి గురమ్మ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్దల ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క మినీ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అమ్మవారులు ఊరేగింపుగా జాతర మేడారంలో చేస్తున్నటువంటి సాంప్రదాయ సంస్కృతి విశిష్టతను చాటి చెప్పేందుకు మినీ జాతరలో మొదటిరోజుఊరేగింపుగా వనం నుండి సారక్కను గద్దెలాపై పూజ, ఎదుర్కొళ్లు, సమ్మక్క సారక్క తల్లి సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు



మహిళలు పెద్దఎత్తున సమ్మక్కసారలమ్మకు భక్తులు అధికసంఖ్యలో అమ్మవార్ల గద్దెలను బోనాలు మొక్కులు చెల్లించారు.

# జయజయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం హర్షనీయం

**నవాబు రాచిరెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్ ):** కవి డా. అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ జననీ జయ కేతనం గేయాన్ని రాష్ట్ర గీతంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షుడు నవాబు రాచిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రాచిరెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర సాధన సమయంలో పాఠశాల,కళాశాలల విద్యార్థుల్లో తెలంగాణ భావజాలాన్ని రేకెత్తించి వారిని ఉద్యమం వైపు మళ్ళించుటకై జిల్లా వ్యాప్తంగానే కాకుండా, వివిధ జిల్లాల్లో టీఆర్ఎస్ పటిష్టతకై ఇంఛార్జిగా పనిచేసిన పలు ప్రాంతాలలో ఈ గేయాన్ని తాను స్వయంగా పాడి విద్యార్థులను చైతన్యపరిచే వాడినని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటించిన అనంతరం, తరువాత రాష్ట్ర ప్రకటనను తిరిగి వాపసు తీసుకున్న సందర్భంలో ఉవ్వెత్తున సబ్బండ వర్గాలతో కూడిన జేఏసీ నిర్వహించిన నిరవధిక దీక్షల్లో ప్రధాన పాత్రను పోషించిన తాను మునుముందుగా ఈ గేయాన్ని ఆలపించేవాడినని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో విద్యార్థులను, మేధావులను, ఉద్యోగ నిరుద్యోగ వర్గాలను కదం వైపు కదిలించుటకు తోడ్పడిన ఈ గేయాన్ని పదేళ్ళ తరువాత నైనా ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర గీతంగా ప్రకటించడం ఆనందాన్ని కలిగించిందని తెలంగాణ ఉద్యమకారుడైన నవాబు రాచిరెడ్డి వివరించారు. రాష్ట్ర సాధన సందర్భంలో ఒకానొక సమయంలో అప్పట్లో సెక్రటేరియట్ ముట్టడి సమయంలో ఉద్యమకారులమైన తమరితో పాటు అందెశ్రీ ని కూడా ఇందిరా పార్క్ వద్ద అప్పటి ప్రభుత్వం అరెస్ట్ చేసిందని రాచిరెడ్డి తెలిపారు. సహజ కవి అందెశ్రీ తో సాహితీ పరంగా తనకున్న అనుబంధాన్ని రాచిరెడ్డి వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గేయాన్ని రాష్ట్ర గీతంగా తీసుకున్న నిర్ణయం మేధావులంతా హర్శిస్తునట్లు తెలిపారు.

# అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**





**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 01(నినాదం న్యూస్)** ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఒక నిమిషం ఆలస్యం నిబంధనల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ సమీక్షకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. సెల్ ఫోన్ తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సుపరింటెంట్ తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రం లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయని తెలియజేశారు.కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇంటర్‌తోపాటుగా, త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను సరైన సమయానికి నడపాలని సరైన రూట్ నిర్దేశించుకొని విద్యార్థులకు బస్సు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు . అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా చూడాలని అదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించేది లేదని, ఎవరైనా తీసుకెళ్లినట్లు తెలిస్తే కేసు బుక్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల్లో కాపీయింగ్ కు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి. మద్దిలేటి, జిల్లా విద్యా శాఖ నుండి గణేష్, అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరిన శ్రీనివాస్



**చొప్పదండి మార్చ్ (నినాదం న్యూస్)** చొప్పదండి మార్కెట్ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు అయినందున మాజీ కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ ప్రస్తుత ఆర్ణకొండ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా ఉన్నటువంటి సంధర్భంగా పార్టీకి కట్టుబడి మొదటినుండి పార్టీకి కష్టపడ్డ వ్యక్తిగా ఉన్నందున తనకి మార్కెట్ చైర్మన్ ఇవ్వాలని ఎమ్మేల్యే మేడిపల్లి సత్యం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# అమరుల స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలి

- ఎంవీఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల స్మారక సంస్మరణ దినోత్సవ వేడుక



**తొర్రూరు మార్చి 1 (నినాదం న్యూస్):** అమరుల ఉద్యమ స్ఫూర్తితో హక్కుల సాధనకై మాదిగలు ఉద్యమించాలని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంవీఎఫ్) జిల్లా కోఆర్డినేటర్ నకిరకంటి వెంకన్న మాదిగ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తలారి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటు చేసి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎంవీఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నకిరే కంటి వెంకన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమ పోరాటంలో అమరులైన అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమాన్ని తొర్రూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించుకోవడం గొప్ప విషయమని ఏబిసిడిన వర్గీకరణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జాతి కోసం ఉద్యమంలో తన ప్రాణాలను కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ ప్రాణాలు కోల్పోయిన వారి ఆశ సాధన కోసం ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోల్కొండ గిరి మాదిగ, తలారి సురేష్, ఎంఎస్పి నాయకులు బొట్ల రామ్మూర్తి యాదవ్, అవారి అంజయ్య, ఆదిశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రుచి, శుచితో వినియోగదారుల మన్ననలు పొందాలి

**తెలంగాణ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన**
**లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్**







**కారేపల్లి, మార్చి 1 (నినాదం న్యూస్):** శుచితో రుచిగా వంటలు చేసి వినియోగదారుల మన్ననలు పొందాలని జిల్లా లైవ్ ఇన్చార్జి బాలు నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఫాస్ట్ ఫుడ్ ,బిర్యాని సెంటర్ ను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొప్రైటర్ ప్రేమ్ కుమార్ తో మాట్లాడుతూ.. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు ఒకసారి వచ్చిన వారు మళ్లీ మళ్లీ రావాలనిపించే విధంగా వంటలు తయారు చేసి కస్టమర్లకు అందించాలన్నారు. నాణ్యతతో ఆహార పదార్థాలు తయారు చేస్తే వినియోగదారులు ఆటోమేటిక్‌గా వారే వస్తారని, అంతా వ్యాపార దృక్పథంతో కాకుండా, కాస్తంత సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,నాయకులు ఆంగోత్ మత్యనాయక్, ఎస్కే గౌసుద్దీన్, డాక్టర్ బాబులాల్, గుగులోతు భగవాన్ లాల్, మాలోత్ శోభన్ బాబు, గగులోత్ శివ, బొబ్బిలి ఉపేందర్, వాంకుడోత్ రాందాస్, బాలాజీ ,విజయ్, ఆంగోత్ కుమార్, హరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలి

- మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీరు పెట్టాలి
- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్గొండ బ్యూరో, మార్చి 1 (నినాదం న్యూస్)**
వేసవి కారణంగా గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచంద్ర గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు సూచనలను చేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్లను పూర్తిగా ప్రత్యేక అధికారులు వారి నియంత్రణలో ఉంచుకోవాలని, ప్రతి గ్రామానికి తాగునీటి వనరులను గుర్తించాలని, పూర్తిగా క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే తాగునీటిని ప్రజలకు అందించాలని, ఎక్కడైనా పంపులు మరమ్మతుకు వచ్చినట్లయితే మరమ్మతులు చేయించాలని, నీరు వచ్చేందుకు అవకాశం ఉన్న బోర్లను మాత్రమే ఫ్లషింగ్ చేయాలని, కొత్త బోర్లు వేయవద్దని ఆదేశించారు ప్రతి గ్రామానికి సవరించిన సూక్ష్మ ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని, అదేవిధంగా మొక్కల చుట్టూ బియ్యపు పొట్టు ,మట్టితో కలిపి చెట్ల చుట్టూ వేస్తే తేమగా ఉండడానికి అవకాశం ఉందని ,ప్రకృతి వనాలు, మొక్కలు ఎక్కువ ఉన్నచోట ఆ విధంగా చేయాలని, నర్సరీలు సరైన విధంగా నిర్వహించాలని, ప్రతి నర్సరీలో తప్పనిసరిగా మొక్కలకు ఎండ తగలకుండా నీడ వేయించాలని, క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామపంచాయతీలలో ఆస్తిపన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మార్చి చివరినాటికి నూటికి నూరు శాతం పన్ను వసూలు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇంకా వివరాలు పంపించాల్సిన గ్రామాలు తక్షణమే పంపించాలని, పట్టణ ప్రాంతాలలో ఈ పథకం కింద వీలైనంత ఎక్కువమంది చేతివృత్తుల దారులు ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఆర్డిఓ నాగిరెడ్డి ,జెడ్పి సీఈఓ ప్రేమ్ కిరణ్ రెడ్డి, డిపి ఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు ,నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ జూమ్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# మూడు ఉద్యోగాలు ఆమెకే..

- నిరుద్యోగులకు స్ఫూర్తిగా ఎర్రగొల్ల విజయలక్ష్మి
- మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గృహిణి



**కోదాడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని నిరాశ నిస్పృహలు చెందుతున్న నిరుద్యోగ యువతకు కోదాడ మండలం అడ్లూరు కాలనీకి చెందిన ఎర్రగొల్ల విజయలక్ష్మి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇటీవల విడుదలైన గురుకుల నియామకాల్లో ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి గ్రామానికి వన్నె తెచ్చింది. పిజిటి, టిజిటి, జేఎల్ మూడు ఉద్యోగాలు సాధించింది. ఈ సందర్భంగా విజయ లక్ష్మీ మాట్లాడుతూ. ఉద్యోగాల సాధనకు కుటుంబం బరువు బాధ్యతలు అడ్డం కాదని ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సులభం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. భర్త పాశం రామాంజి సహకారంతో ఉద్యోగాలకు పక్కా ప్రణాళికతో చదివానని తెలిపింది. ఈ సందర్భంగా విజయలక్ష్మిని బంధువులు మిత్రులు అభినందించారు.

# కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి




**కోదాడ టౌన్, మార్చి 1 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కోదాడ పట్టణంలో టి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో పనిచేస్తున్న ఆర్టీసీ స్వీపర్సుకు రెండు సంవత్సరాల పిఎఫ్ నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారికి విన్నవించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో గత రెండు రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేయడం జరిగిందని వారన్నారు. సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కార కోసం సమ్మెలో కోదాడ డిపో సిఐ, ఎస్ ఎం జోక్యం చేసుకొని మీ సమస్యలు పరిష్కరిస్తాం పెండింగ్లో ఉన్న వేతనాలు పిఎఫ్ అందే విధంగా కృషి చేస్తాం అని చెప్పిన అనంతరం సమ్మెను విరమించడం జరిగిందనివారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏ. సరోజన మరియమ్మ కే సుగుణమ్మ ఎస్ నాగమ్మ సైదమ్మ చైతన్య చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల్ అకాల మరణం తల్లి తండ్రులకు తీరని లోటు

- యువత రోడ్డు ప్రమాదంలో జాగ్రత్త పాటించాలి
- లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్
- బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు



**డోర్నకల్, మార్చి 1 (నినాదం న్యూస్)**
గుగులోత్ అఖిల్ అకాల మరణం తల్లి తండ్రులకు తీవ్ర గర్భశోకన్నిచ్చిందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలోని వెంకట్ తండా గ్రామంలో రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన గుగులోత్ అఖిల్ అంతిమ యాత్ర జరిగింది. ఈకార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యదర్శి,డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు,లైవ్ బంజారా రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త గుగులోత్ రమేష్ నాయక్ లు పాల్గొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామ శివారు రైస్ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అఖిల్ అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపిందని అన్నారు.మృతుని తల్లి తండ్రుల దుఃఖం శోకసముద్రం,వారి బాధ ఎవరు తీర్చలేనిదని బాధపడ్డారు.యువత రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త,బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు గుగులోత్ భాసునాయక్, మండల ప్రధాన కార్యదర్శి హలవత్ రంజిత్ నాయక్, మండల కార్యదర్శి గుగులోత్ నితిన్ నాయక్,మండల కోశాధికారి గుగులోత్ రామారావు,లైవ్ జిల్లా యువజన విభాగ సమన్వయకర్త హరీష్ నాయక్,లైవ్ జిల్లా విద్యార్థి విభాగ సమన్వయకర్త, నియోజకవర్గ సోషల్ మీడియా సమన్వయకర్త నితిన్ నాయక్, నియోజకవర్గ విద్యార్థి సమన్వయకర్త రామారావు నాయక్,మండల విద్యార్థి సమన్వయ కర్త నవీన్ నాయక్, మరియు స్థానిక బిఎస్పీ నాయకులు,కుటుంబ సభ్యులు,తండా ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గుల్ల శ్వేత, రాజేష్ కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జక్కుల



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం లోని కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడీ యాదవ నగర్ లో గుల్ల శ్వేతరాజేష్ కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అక్షింతలతో ఆశీర్వదించిన స్థానిక కార్పొరేటర్ జక్కు రమా రవీందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో గుల్ల మొగిలిదంపతులు, భరత్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# కరెంట్‌షాక్‌తో చనిపోయిన కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే


**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**



47వ డివిజన్ కాజీపేటకు చెందినా సింగారపు పలని కుమార్ దసరా నవరాత్రి ఉత్సవాల కోసం డెకరేషన్ ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్ వైర్లు తాకి చనిపోవడం జరిగినది. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు తరపు నుండి బాధితునికి ఆర్థిక సహాయం కింద 4.50 వేల రూపాయల చెక్కును మంజూరు చేయడం జరిగినది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం బోడగుట్ట లోని బాధితుని తండ్రి సింగారపు శ్రీనివాస్ కి ఆ చెక్కును అందచేసినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, కార్పోరేటర్ సయ్యద్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, మేకల ఉపేందర్, చిలువేరు విజయ భాస్కర్, బంక సంపత్ యాదవ్, నికుంజన్, మానస మధు, రమేష్, నాగరాజు, ఓబుల శ్రీనివాస్, భాను, బబ్లు, జేరిబోతుల వెంకటేశ్వర్లు, మాతంగి వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసానిస్తాయి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలోని రైతు వేదికలో 17వ డివిజన్ బొల్లికుంట, గాడిపెల్లి, స్తంభంపల్లి, వసంతాపూర్, ధూప కుంట ఆదర్శనగర్, గరీబ్ నగర్ గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు 49 లక్షల 5 వేల 684 రూపాయల చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెళ్లిలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందని, ఎంతో ఆశగా ఉన్న లబ్ధిదారులకు ఆలస్యం కావడం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని, పెళ్లయిన వెంటనే ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించేలా అధికారులు సహకరించాలని అన్నారు. పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, అభయహస్తం, ఆరు గ్యారెంటీల హామీల అమలులో చిత్తశుద్ధితో ఉన్నామని, రాబోయే రోజులలో కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం అందించబడుతుందని, పెళ్లికి ముందే లగ్గం కోటు వేసుకోగానే పెళ్లి కార్డు ప్రింట్ చేయించి కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకుంటే పెళ్లయిన వెంటనే ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని, అందుకు అధికారులు కూడా వారికి సహకరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆభయంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ మొదటి స్లాబ్ ఆహ్వానం...

- ఆలయ కమిటీ అధ్యక్షులు తిరునగరు భార్గవ్



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
నల్గొండ బైపాస్ లో హనుమాన్ సర్కిల్ వద్ద నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులలో భాగంగా 2వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మొదటి స్లాబ్ వేయు సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలకు పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు అందరూ హాజరుకావాలని శ్రీ అభయాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు తిరునగరు భార్గవ్ దంపతులు కోరారు.

# డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి జిల్లా వాసి



**కోదాడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘ యాజమాన్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరికి చెందిన జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ బొజ్జా సూర్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కార్యనిర్వాహక అధ్యక్షులుగా శాతవాహన యూనివర్సిటీకి చెందిన శ్రీధర్ రావు , ఉస్మానియా యూనివర్సిటీ పరిధికి చెందిన పరమేష్ , ఉపాధ్యక్షులు గ. నారాయణ గౌడ్ , రవీంద్రలను , ప్రధాన కార్యదర్శిగా కాకతీయ యూనివర్సిటీ పరిధికి చెందిన యాదా రామకృష్ణ , కోశాధికారిగా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పూర్వ అధ్యక్షులు గింజల రమణారెడ్డి, ప్రకాష్, సుందర్ రాజు, మాజీ కార్యదర్శులు హరిస్మరణ రెడ్డి , విజయభాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి మరియు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మంత్రి ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాలలో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కొత్తగూడ మండలంలోని గాంధీనగర్, పోలారం గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసారు. మడగుడలోని కృష్ణ నగర్ లో ట్రాన్స్ఫార్మర్ కు ప్రారంభోత్సవం చేశారు. మడగూడలో చుంచవారి ఇలవేల్పు అయిన బాల కుమార స్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించి దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివద్ధిని తెలుసుకొని సౌకర్యాల పనుకు 5లక్షలు మంత్రి కేటాయించారు. ఎలక్షన్ కోడ్ రాక ముందే పనులు త్వరగా మొదలు పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గంగారం మండల కేంద్రంలో రూ.2.70 కోట్లతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు మంత్రి ప్రారంభోత్సవం చేసారు. గంగారం మండలం బావురుగొండ ను సందర్శించి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకాన్ని లబ్దిదారు ఈసం నర్సయ్య కు జీరో బిల్ ను స్వయంగా అందించారు. 73.72 లక్షలతో 350 పోల్స్ వేయడం జరిగిందని, 7 ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేశామని, 557 వ్యవసాయ కనెక్షన్లను సంవత్సర కాలంలో ఇవ్వడం జరిగిందని విద్యుత్ అధికారులు మంత్రికి వివరించారు. 35 లక్షలతో చేపట్టిన గంగమ్మ గుంపు రహదారికి మంత్రి శంఖుస్థాపన చేశారు. చింతగూడెం వద్ద ఎస్టీ, ఎస్డీఎఫ్ నిధులు 2.40కోట్లతో చింతగూడెం నుండి జంగాలపల్లి వరకు రోడ్ తో కూడిన బ్రిడ్జి పనులకు శంఖుస్థాపన చేశారు. కోమట్లగూడెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు చెరువుల అభివృద్ధి, చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు కృషి చేస్తామని తెలిపారు. కోమట్లగూడెం గ్రామపంచాయతీలో 55లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. కోదండ రామాలయంను సందర్శించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్, డిప్యూటీ సిఈఓ నర్మద, పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒకరిపై మరొకరు ఆరోపణలు కాదు..ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

- విలేకరుల సమావేశంలో జూలకంటి




**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం కాదు.... ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు కార్మికులు సామాన్య ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారపాలక పక్షాలు ప్రతిపక్షాల పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని చెరువులు కాలువలు ఎండిపోతున్నాయని దాని ఫలితంగా పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టీఎంసీలు నీటిని విడుదల చేయడం సరైన కాదన్నారు ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు ఎండిపోతున్న కాపాడలేని ప్రభుత్వం కుడికాలు నీటిని విడుదల చేసుకుంటుంటే ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో తిరుగాలన్నారు. పంటల బీమా అమలు కాకపోవడం నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని దానికి సమయం దగ్గర పడుతున్నందున వెంటనే ఆ గ్యారంటీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రెండు పథకాలు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పండు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీరామ కవచం నాగరాజు



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
పట్టణంలోని నవజీవన హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీరామ కవచం నాగరాజును ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షనిగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక హైదరాబాదులో గల ఉస్మానియా యూనివర్సిటీలోని, ఉస్మానియా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ రామిరెడ్డి ఆడిటోరియంలో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జరిగింది. నాగరాజు ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, జిల్లా సెక్రెటరీ గాదె రవీందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కల్చర్ సెక్రటరీ షేక్. అహమ్మద్, ట్రస్మా ఫేస్ టు అధ్యక్షులు కందుల మధుసూదన్ రెడ్డి, కరస్పాండెంట్లు డేవిడ్, అరుణ్, రామిరెడ్డి, అశోక్, రాంబాబు, రియాజ్, పిట్టల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, వేణు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

- సినీనటుడు సుమన్



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ అకాడమీ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు, మహిళలు కరాటే నేర్చుకున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరిక దారుఢయానికి దోహదపడుతుందన్నారు. దీనివలన ధైర్యం పెరుగుతుందని, ఎంతటి సమస్య, ప్రమాదం వచ్చిన పరిష్కరించుకొనే ధైర్యం ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన పేద విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా కుల, మతాలకతీతంగా నడవాలని కులాల చిచ్చుపెట్టి ప్రజల్లో వైషమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటివరకు 800 సినిమాల్లో నటించానని తెలుగులో 100 సినిమాలు పూర్తి చేశానని చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బి.సైదులు, కృష్ణ నాయక్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
నగరంలోని నాందేవ్ వాడ పరిధిలోని 36వ డివిజన్ లోని గిరిజన కళాశాల వసతి గృహాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం హాస్టల్లో మధ్యాహ్నం భోజనం, మంచినీరు, బాత్రూం, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో కనీసం మౌలిక సౌకర్యాలు లేవని, భోజనం సరిగా ఉండటం లేదని రోజు ఒకే కర్రీ తో తింటున్నామని, మొఖాలు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేవని 120 మందికి ఒక చిన్న వాటర్ ట్యాంక్ ఉందని అది మున్సిపల్ వాటర్ రాక నానా ఇబ్బందులు పడుతున్నామని, బాత్రూంలలో భరించలేని వాసనా వస్తుందని, ఎమ్మెల్యే కి తమ గోడును చెప్పారు. ఎమ్మెల్యే వెంటనే గిరిజన వెల్ఫేర్ ఆఫీసర్ తో ఫోన్ లో మాట్లాడి హాస్టల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేవని, విద్యార్తులకు మోనూ ప్రకారం భోజనం పెట్టాలని, బాత్రూమ్ లు అధ్వనంగా ఉన్నాయని, స్నానాలకు మంచినీటి కొరత విటన్నిటిపైన దృష్టి పెట్టి వారం రోజుల్లో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సుదీర్, ప్రవళిక, బిజెపి నాయకులు ప్రభాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

## పదవి విరమణ చేసిన హెూంగార్డుకు ఘనంగా వీడ్కోలు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
పోలిస్ శాఖలో పని చేసే ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అందరూ శాంతిభద్రతల పర్యవేక్షణలో పని చేసేవారని వారికి విధుల్లో ఉన్నప్పుడైన, పధవి విరమణ చేసిన ఒకేవిధంగా మర్యాద గౌరవం ఇవ్వాలని నిజామాబాద్ పోలిస్ కమీషనర్ కల్మేశ్వర్ అన్నారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హెూంగార్డు బి. సాయన్ రావ్ శుక్రవారం పధవి విరమణ చేయగా సిపి ఘనంగా సన్మానించి సత్కరించి విడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ కల్మేశ్వర్ సింగేవార్ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, మీరు డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘనసీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహయపడుతామని అన్నారు. హెూంగార్డు సాయన్ రావుతో పాటు కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్పెక్టర్స్ వెంకట్, రమేష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కంపెనీ కమాండర్ సయ్యద్ బషీర్, అన్వర్, హెూంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి అరవింద్‌కు లేదు

- పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు లేదని పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాహెర్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వాక్యాలను ఖండించారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలను బిజెపి మూసివేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఉన్న ఉద్యోగులను కూడా ఉద్యోగాల నుండి తీసివేస్తూ నిరుద్యోగులుగా మార్చే ప్రక్రియ బిజెపి చేసిందని ఆయన ఆరోపించారు .2018లో పార్లమెంటు ఎన్నికలకు ముందు బోధన్ నుండి మెట్పల్లి వరకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, చెరుకు రైతులకు మాట ఇస్తూ పాదయాత్ర చేసిన అరవింద్ ఈ నాలుగున్నర సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వంతో గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏ రోజు కూడా ఎందుకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దాలను విషయం మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. పసుపు రైతులకు ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన విధంగా పసుపు బోర్డు ఎందుకు తీసుకురాలేదని, పసుపు బోర్డు విషయం కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, ఆచరణలో ఇప్పటివరకు మొదలు కాలేదని కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. పసుపు ధర 14 వేల రూపాయలు కేవలం బీజేపీ వల్లనే పలుకుతుందని అరవింద్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్వింటాల్ పసుపు 17 వేల రూపాయలు పలికిందని ఎంపీ అరవింద్ గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ జిల్లాలో 60 వేల ఎకరాల పసుపు సాగు భూమి ఉంటే ప్రస్తుతం పసుపు సాగు చేసే భూమి 22 వేల ఎకరాలకు పడిపోవడం బీజేపీ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. మైక్ దొరికింది కదా అని కేవలం కాంగ్రెస్ పార్టీని తిట్టడం ఇష్టం వచ్చింది మాట్లాడడం సరికాదని ప్రజలకు పనికొచ్చే పనులు చేయాలని ఎంపీ అరవింద్ కు,ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి హితవు పలికారు. నిన్న మొన్నటి వరకు బిజెపితో సంబంధం లేని రాకేష్ రెడ్డి ఇప్పుడు బోధన్ వెళ్లి సుదర్శన్ రెడ్డి పై మాట్లాడటం తగదని, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేసిందని సుదర్శన్ రెడ్డి ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మనిషిగా పేరు పొందిన వ్యక్తి అని, కానీ కేవలం స్వార్థాల కొరకు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఒకసారి ఎన్నికైన రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పై మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ కమిటీ కేశ వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, భక్తవత్సలం ,జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కైసర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కేడీసీలో జాతీయ సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో ఫిన్ టెక్ ది ఇంక్లూజివ్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అనే అంశంపై వాణిజ్య శాస్త్ర విభాగం వారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఆర్థిక, అక్షరాస్యత పై, పాఠ్యాంశాలు రూపొందించి నేర్పడం ద్వారా భవిష్యత్ తరాలు ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని, సురక్షితంగా, సులభంగా ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కోసం సుమారు పది లక్షల విలువ గల స్టూడెంట్ డెస్కులను అందజేయనున్నట్లు వారు తెలియజేశారు. పీసీసీ కార్యదర్శి బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి నిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రాజేందర్ సదస్సును ఉద్దేశించి మొదటి రోజు కీలక ఉపన్యాసం చేశారు.వీరు ఆర్థిక అక్షరాస్యత ఆచరణలు, డిజిటల్ ఫైనాన్స్, ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానంలో సవాళ్లు,సాంకేతిక పరిజ్ఞానము, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి రూపొందించవలసిన పాఠ్యాంశాలు, అందరికీ ఆర్థిక అక్షరాస్యతను అందించే మార్గాలు మొదలగు అంశాలపై విస్తృత ఉపన్యాసం చేశారు.రాష్ట్రంలోని వివిధ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు పరిశోధకులు జాతీయ సదస్సు పై వారు సిద్ధం చేసిన పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు సోమిరెడ్డి, భాస్కర రావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రమేష్, వాణి జ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వినోదర్ రావు, సదస్సు నిర్వాహకులు లింగారెడ్డి, పావని, సుజాత, ఝాన్సీ రాణి, రాజీరు, నవీన్, స్వర్ణలత ,సునీత రాణి, బాల చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన అఖిలపక్ష నాయకులు

- ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
వనపర్తి పట్టణం పీర్లగుట్ట పైన నిర్మించిన డబల్ బెడ్ రూమ్ దగ్గర పేద ప్రజలకు త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు శుక్రవారం రోజు పరిశీలించారు ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి లో నెలకొన్న సమస్యలపై అఖిలపక్ష ఐక్యవేదిక పాలకపక్షాలకు, ప్రజా ప్రతినిధులకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్కు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన సమస్యలను అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులతో మొరపెట్టుకున్నారు. స్థానికంగా ఉండే పలు పార్టీల నాయకులతో కలిసి మోటార్ సైకిళ్లపై బయలుదేరి డబల్ బెడ్ రూమ్‌ల సమస్యలపై తిరుగుతూ పీర్లగుట్ట ప్రజలు అఖిలపక్ష ఐక్యవేదికకు ఇచ్చిన దరఖాస్తు పై వెళ్లి చూడగాఅక్కడ నీటి సమస్య, కరెంటు సమస్య, శానిటరీ సమస్యలు రోడ్డు సమస్యలతో విలవిలలాడుతున్నారని వారి ఆర్తనాదాలు ఎవరికి వినిపించలేదని, రాజకీయాలు విడిచిపెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేశారు అక్కడినుండి మున్సిపల్ కమిషనర్ తో అన్ని విషయాలు ఐక్యవేదిక నాయకులు, ప్రజలు అన్ని సమస్యలు వివరించి పరిష్కారం దిశగా వారిని పీర్లగుట్టకు తీసుకువెళ్ళి సమస్యలు పరిష్కరించేలా డిమాండ్ చేశారు ఈ సందర్భంగాసానుకూలంగా కమిషనర్ స్పందించినట్లు తెలిపారు కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే వెంటనే శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ సిపిఎం జిల్లా నాయకులు గోపాలకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు కొత్త గోల శంకర్, విష్ణు, ఎల్లయ్య మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు, చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, గంధం వంశీ బి.ఎస్.పి నాయకులు ,శివకుమార్ రేవల్లి రాములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజెపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు మేడిగడ్డకు వెళ్తున్న కేటీఆర్ కు రేగొండ మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. శుక్రవారం చలో మేడిగడ్డ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి మేడిగడ్డకు వెళ్తుండగా మండల కేంద్రంలో గోరి కొత్తపల్లి, రేగొండ మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు వారికి స్వాగతం పలికారు. టిఆర్ఎస్ శ్రేణులను చూసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో కలిసి కేటీఆర్ అభివందనం చేశారు. అనంతరం కొంతమంది నేతలు మేడిగడ్డకు తరలి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, నాయకులు పాత పెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, కానుగంటి శ్రీనివాస్, రఘు సాల తిరుపతిరావు, ఎండి హమీద్, సుదరబోయిన విష్ణు, లెంకల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుర నర్సింగరావు, కొల్గురి రాజేశ్వరరావు, ప్రశాంత రావు, గౌస్ పాషా, తడక శ్రీకాంత్ గౌడ్, అంబాల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకున్న పోలీసులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
వనపర్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఓ ఇంట్లో పేకాటతుండగా 9 మందిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు వీరిలో ఒకరు కానిస్టేబుల్ ఉన్నారు 27,706 రూపాయల నగదు, 9 సెల్ ఫోన్లు,3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జయన్న తెలిపారు.

## ఇంటర్ పరీక్షల్లో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

- 664 మంది గైర్హాజరు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు పరీక్షల్లో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 664 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలో 96.3% విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 51 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ నిజామాబాద్ బాలుర కళాశాల ఏ, బీ సెంటర్లను, విశ్వశాంతి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, అలాగే వర్నిలోని మోడల్ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 8 పరీక్ష కేంద్రాలను, హైపవర్ కమిటీ ఆధ్వర్యంలో ఏడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 24 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## ఆయిలి మారుతిని అభినందించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చైర్మన్ అయిలి మారుతీ మరియు వారి టీం ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇన్చార్జి చింతకింది రాజు, పుల్ల మహేష్, కంకాల మదన్న తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మాస్ ఏరియాలో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బేజుగం సుజాత

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగర శివారులోని మాస్ ఏరియాలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనేక అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయని ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బేజుగం సుజాత అన్నారు. గురువారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బెగ్గింగ్ మాఫియా ఘటనపై స్పందించి నాగారం 80 క్వార్టర్స్ లో ప్రాంతంలో గల ఇంటిని సందర్శించారు. మహబూబ్ అనే ముస్లిం వ్యక్తి వికలాంగుడు తన ఇల్లు ఇష్టం వచ్చిన వారికి కిరాయి ఇస్తున్నారని, ప్రతి రెండు నెలలు మూడు నెలలు 15 రోజులకు ఒకసారి ఆ ఇంటిలో కొత్త కొత్త కుటుంబాలు కనపడతాయని స్థానికులు తెలిపారన్నారు. ఎవరు వచ్చినా ఎక్కువ రోజులు ఉండట్లేదు అని స్థానికులు అడుగుతే నా ఇష్టం మీకు అడిగే అర్హత లేదు అంటూ బెదిరింపులకు గురి చేసేవాడన్నారు. ఓ బాబును గత వారం రోజుల క్రితం అతడి ఇంట్లో అద్దెకు ఉంటున్న మైనార్టీ మహిళ తీసుకువచ్చిందని, స్థానికులు ఈ కొత్త బాబు ఎవరు అని ప్రశ్నించగా మా ఆడబిడ్డ కొడుకు అని సమాధానం ఇచ్చారన్నారు. నాలుగు రోజుల క్రితం బాబు విపరీతంగా ఏడవడంతో పక్కింటి వారు గమనించి ఎందుకు బాబు అంతలా ఏడుస్తున్నారని ప్రశ్నించడంతో బాబును బయటకు తీసుకు రావటంతో బాబుకు విపరీతమైన గాయాలు రెండు కనులు కూడా ఇన్ఫెక్షన్ వచ్చి ఆ కళ్ళల్లో నుంచి రక్తం చీము కారడంతో స్థానికులు 100కు డయల్ చేసి సమాచారం అందించారని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు బెగ్గింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని బాబుని బాలల సంరక్షణ సంస్థకి అప్పగించడం జరిగిందన్నారు. నగర శివారులోని మాస్ ఏరియాలలో చిన్నపిల్లలకి కిడ్నాప్ లు, గంజాయి, డ్రగ్స్, అమ్మాయిల తరలింపు ఇలాంటివి చాలా జరుగుతున్నాయని మాస్ ఏరియాలో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళ నాయకురాలు శారద, ఇంద్ర, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ లు అనుమతించవద్దు
- ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు




**జగిత్యాల, మార్చి 01(నినాదం న్యూస్):** ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , డీజిపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు.ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు .ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సిఎస్ అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులు చదివింది గుర్తుండడం లేదనుకుని విద్యార్థులు14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్యుల సలహాలను తీసుకోవాలని, మనో ధైర్యాన్ని పంచుకోవాలని అన్నారు. ప్రశ్న పత్రం కటినంగా ఉందని సరైన సమాధానాలు వ్రాయలేదని నిరాశ పడవద్దని కలెక్టర్ తెలిపారు. తల్లి దండ్రులు కూడా తమ పిల్లలకు పరీక్షల సమయంలో ధైర్యాన్ని కలిగించాలని, నిరాశ పడకుండా భరోసా కల్పించి పరీక్ష కేంద్రాలకు పంపాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సమర్ధవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి నారాయణ, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈఒ రఘువరన్, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మురికి కాలువల్లో చెత్త చెదారం వేయరాదు

**-మున్సిపాలిటీలో ఆరో వార్డు ఆదర్శంగా ఉండాలి**

**-కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్**



**జమ్మికుంట మార్చి 1(నినాదం న్యూస్):**
మురికి కాలువల్లో చెత్తాచెదారం వేయరాదని జమ్మికుంట మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం ఉదయం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ మురుగు కాలువలు చెత్త ప్లాస్టిక్ రహిత వస్తువులతో కాలువలు నిండి ఉన్నాయనీ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని నా దృష్టికి వచ్చిన వెంటనే మున్సిపల్ సిబ్బందితో కాలువలను శుభ్రం చేసి చెత్తను తొలగించడం జరిగిందనీ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఆరో వార్డును మొదటి స్థానంలో ఉంచడానికి వార్డు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. వెంటనే బ్లీచింగ్ పౌడర్ కాలువల వెంబడి చల్లించడం జరిగిందనీ తెలిపారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవితం గడపాలని, మురికి కాలువలలో చెత్త ప్లాస్టిక్ కవర్స్ బాటిల్స్ వేయవద్దని ప్రజలకు సూచించారు.

## అనని మాటలు అన్నట్టు బోగస్ మాటలు చెప్పడం సంజయ్‌కు అలవాటై పోయింది

**-కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షులు**



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):**
అనని మాటలు అన్నట్టు చిత్రీకరించి దేవుని ప్రస్తావన తీసుకువచ్చి బోగస్ మాటలు చెప్పడం బండి సంజయ్ కుమార్ కు అలవాటై పోయిందని అందుకే బోగస్ సంజయ్ కుమార్ గా పేరు మార్చుకుంటే బాగుంటుందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ అక్షింతల విషయంలో రాముడు ఎక్కడ పుట్టిండనే విషయంలో అనని మాటలను అన్నట్టు సృష్టించిన బండి సంజయ్ కుమార్ మంత్రి అన్నట్టు నిరూపించలేకపోతే వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.రాముని అక్షింతలు మేమంతా తీసుకొని రాముని ఫోటోతో కూడిన జండాను ఇండ్లపైన పెట్టుకున్నామని కానీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా రాజకీయ జీవితం ప్రారంభించిన బండి సంజయ్ కుమార్ కు ఆ బ్యాంక్ పక్కన గల స్వయంభు శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఏడు రోజులు జరుగుతే ఒక్క రోజు కూడా వచ్చి దర్శనం చేసుకోవడానికి తీరకదొరుకని భక్తుడివి నువ్వు అని ఎద్దేవా చేశారు.దేవుని పేరుమీదే రాజకీయ లబ్ది పొందాలని చూడడం కాదు దేవుని పై భక్తిని ప్రదర్శించాలని నరేందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ కార్పొరేటర్లు మరియు కార్పొరేటర్ల భర్తలు భూకబ్జా కేసులలో అరెస్టయితే ఎందుకు మాట్లాడుతలేరని ప్రశ్నించారు.కరీంనగర్ లో ఎన్ని అక్రమాలు కబ్జాలు జరిగినా గంగుల కమలాకర్ తో ఉన్న చీకటి ఒప్పందంలో భాగంగా ఏరోజు మాట్లాడని మీరు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడిగే అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,దన్నా సింగ్,జీడి రమేష్,మెతుకు కాంతయ్య,ఎండి చాంద్,మహాలక్ష్మి,మేకల కనుకయ్య,అస్తపురం రమేష్,ముక్క భాస్కర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,మహమ్మద్ భారీ,బషీర్,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ నియోజక వర్గ కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష-కార్యదర్శులుగా జయేందర్, సంపత్ ల నియామకం**



**కరీంనగర్, మర్చి 1(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొమ్మెర తిరుపతి రెడ్డి అధ్వర్యంలోశుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గఅధ్యక్షునిగా పి.జయేందర్, కార్యదర్శిగా ఆర్.సంపత్, ఉపాధ్యక్షులుగా, ఎ.రాజశేఖర్, ఎల్.హరికృష్ణ, కోశాధికారిగా వి.అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎం.వినోద్, ఆర్.శ్రావణ్ కార్యవర్గ సభ్యులుగా జి.నరేష్, కె.గణేష్, సిహెచ్.శంకర్, బి.గంగరాజు, డి.రాకేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా బాధ్యతగా వ్యవహరించి, సమస్యలపై స్పందిస్తూ టిడబ్ల్యూజేఎఫ్ పురోగతికి పాటుపడాలని సూచించారు. నూతన అధ్యక్షుడు జయేందర్ మాట్లడుతూ, తమపై నమ్మకంతో కమిటీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలని, టిడబ్ల్యూజేఎఫ్ నియమనిబంధనల అనుగుణంగా ఐక్యమత్యంతో నడుచుకుంటూ మన ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తూరి శ్రీనివాస్, డి.కంమ్లేష్ పాల్గొన్నారు.

## లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్డీవో నర్సింహ మూర్తి దంపతులు



**జగిత్యాల మార్చ్ 1(నినాదం న్యూస్):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాని పేట శ్రీ లోకమాత పోచమ్మ తల్లినీ శుక్రవారం జగిత్యాల ఆర్డిఓ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్డీవో నర్సింహ మూర్తి దంపతులు శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి మహా ఆశీర్వాదాన్ని అందజేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు ఆర్డీవో దంపతులను శాలువాతో సత్కరించి లోకమాత పోచమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, రాజగోపాల చారి, జనగామ గంగారం, ములస్తం మల్లికార్జున్, అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం పర్యటన చంపినోడే సంతాప సభ పెట్టినట్టుంది

**-అన్నం ప్రవీణ్ తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు**



**జమ్మికుంట, మార్చి1(నినాదం న్యూస్):**
తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్, అన్నం ప్రవీణ్, సజ్జు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మూడు సంవత్సరాల లోపే ప్రాజెక్టు పిల్లర్లు కుంగడం అనేది దేనికి సంకేతమో బిఆర్ఎస్ పార్టీ చెప్పాలని అన్నారు.సుమారు లక్ష కోట్ల నిధులతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మించి, అది కూలిపోవడానికి కారణమైన టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మేడిగడ్డలో ముక్కు నేలకు రాసి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో అనాలోచిత నిర్ణయాలతో అత్యధిక అప్పులు చేసి, కేసీఆర్ తన ఇష్ట రాజ్యంగా తెలంగాణ ప్రాంతానికి ఒక రాజుగా బాధ్యత రహితంగా వ్యవహరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. కాళేశ్వరం కూలిపోవడానికి కారణమైన బిఆర్ఎస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తెలంగాణ ప్రజానీకాన్ని 10 సంవత్సరాలు మోసం చేసి వంచించింది కాకుండా మల్లి ఒకసారి మోసం చేసే ప్రయత్నం చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ - బిఆర్ఎస్ నాయకత్వం అని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాల ట్యాగ్ లైన్ తో తెలంగాణ ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే, తెలంగాణ ప్రజలు నమ్మి కేసీఆర్ కు అవకాశం ఇస్తే నీళ్లలో కుంభకోణం, నిధులలో కుంభకోణం, నియామకాలలో కుంభకోణం చేసి తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని తన మాటల గారడితో వంచించిన తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న ప్రజా ప్రభుత్వానికి సహకరించి సలహాలు సూచనలు ఉంటే చేయాలి తప్ప, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తే తెలంగాణ ఉద్యమకారులుగా కాకతీయ యూనివర్సిటీ న్యాయ విద్యార్థులుగా ఊరుకోమని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఎక్కడి కక్కడ బుద్ధి చెప్పే కార్యక్రమాలు చేపడతామని అన్నం ప్రవీణ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ పార్టీలను అసెంబ్లీ సాక్షిగా కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు పరిశీలించడానికి రావాలని కోరినప్పుడు బిఆర్ఎస్ పార్టీ తప్పించుకునే ప్రయత్నం చేసి నేడు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన పెట్టుకోవడం సిగ్గుచేటు అని, కేసీఆర్ గారేమో కాళేశ్వరాన్ని బొందల గడ్డగా అభివర్ణించారు మరి ఆ బొందల గడ్డకు కేటీఆర్ ఎందుకు వెళ్తున్నాడు చెప్పాల్సిన బాధ్యత కేసిఆర్ మీద ఉంది కాళేశ్వరం ప్రాజెక్టును చంపి దాదాపు లక్ష కోట్లు నిధులను దుర్వినియోగం చేసి కాళేశ్వరాన్ని బొందల గడ్డగా మాట్లాడిన కేసీఆర్ మాటలు మరి ఇప్పుడు కేటీఆర్ తెలంగాణ ప్రజలకు ఏం చెప్పడానికి సందర్శిస్తున్నాడని అన్నం ప్రవీణ్ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, విద్యార్థి యువ నాయకులు బిజిగిరి శ్రీకాంత్, కారింగుల రాజేందర్, బుడిగె శ్రీకాంత్, ఏబూసి అజయ్, జియా, దిలీప్, భాను, కార్తీక్, అరుణ్, సలీం, నవీన్, అశోక్, శ్రీకాంత్, నిఖిల్, ప్రవీణ్, భాను, గణేష్, దీపక్, ప్రశాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకి వినతి పత్రం ఇచ్చిన మాజీ కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):**
32 వ డివిజన్ యొక్క ప్రజల దృష్టిలో ఉన్న సమస్య ఏమనగా కట్టరాంపూర్ లోని గిద్దె పెరుమాళ్ళ గుడి నుండి కట్ట రాంపూర్ వరకు శాంక్షన్ అయినా స్మార్ట్ సిటీ రోడ్డును గుడి వరకు చేసి వదిలి పెట్టినారు. దానివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్న విషయాన్ని వివరించి త్వరగా ఇట్టి సమస్యను పరిష్కరించ వలసిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న మంత్రి వెంటనే అధికారులను పంపించి సమస్యను పరిష్కరించమని మున్సిపల్ కమిషనర్ కి ఆదేశం ఇస్తూ వినతి పత్రంపై సంతకం చేయడం తెలిసింది. ఈ విషయంపై ఈరోజు కమిషనర్ ని కలుసుకొని మంత్రి ఇచ్చిన సందేశ పత్రం అందజేయడం జరిగింది, ఇ. నె.8-1-365 నుండి 8-1-389డ్రైన్ కట్టకుండా వదిలి వేసిన పనిని కూడా త్వరగా ముగించాలని కమిషనర్ ని కోరడం జరిగింది.కమిషనర్ పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ పట్టణంలోని 58వ డివిజన్ జ్యోతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ వద్ద చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను సత్వరం పూర్తి చేయాలని ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత నాలుగు నెలల క్రితం సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం సీఎం అస్యూరెన్స్ ఫండ్ కింద పనులు ప్రారంభించిన నేటికీ ఆ పనులు కావడం లేదని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ కోసం నివాస గృహాల ముందన్న రాంపులను తొలగించడంతో గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లోగడ మున్సిపల్ మీటింగ్లలో కూడా సమస్యను వివరించిన నేటికీ సమస్యను పరిష్కరించలేదన్నారు. తక్షణం సిసి రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కార్పొరేటర్ రాపర్తి విజయ ఈ సందర్భంగా కోరారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం



**జమ్మికుంట, మార్చ్ 1 (నినాదం న్యూస్):**
పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలో పిల్లల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మార్చి 3 తేదీ ఆదివారం నుండి మూడు రోజులపాటు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ బి చందు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో జమ్మికుంట మున్సిపల్ మరియు మండల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 పల్స్ పోలియో బూతులను 4 రూటు సూపర్వైజర్ 1 మొబైల్ టీం ను ఏర్పాటు చేసి 0 నుండి 5 సంవత్సరాల వయసులోపు 5048 మంది పిల్లలకు మార్చి 3 తేదీ ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని మార్చి 4,5వ తేదీలలో పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లలకు ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని రైల్వే స్టేషన్, బస్టాండ్ కూడళ్లలో మార్చి 3 ఆదివారం నుండి మూడు రోజులపాటు పోలియో చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్ స్వరూప, రత్నకుమారి, అరుణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఎంపికైన విస్ డమ్ కళాశాల విద్యార్థులు




**జమ్మికుంట మార్చి1(నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక విస్ డమ్ జూనియర్ కళాశాలలో కేషనల్ కోర్సు అయిన ఎం పి హెచ్ డబ్ల్యు మల్టీ పర్పస్ వెల్త్ హోర్కర్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు మారబోయిన రేణుక, అగ్గి నవ్య, భవాని, ఒజ్జ కోమల, బుర్ర శ్రీలేఖ, గుడిపాటి పద్మారెడ్డిబీ లావణ్య, స్రవంతి లతో పాటు మరికొంత నంది విద్యార్థులు వివిధ కానిస్టేబుల్ ఉద్యోగాలు గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. వారిని కళాశాల యాజమాన్యం చైర్మన్ దబ్బెట విజయలక్ష్మి దేవిందర్, వైస్ చైర్మన్ బండి అరుణ ప్రభాకర్, కరస్పాండెంట్ మల్లాడి మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ కూర విజేందర్ రెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి, కాంతాల మల్లారెడ్డి వారికి విద్యను బోధించిన అధ్యాపకురాలు నాతాడి మంజుల, అధ్యాపకులు చింతం రాజేందర్, శ్రీనివాస్ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ గత 27 సం.రాల చరిత్ర కలిగిన విస్ డమ్ కళాశాల ఒకేషనల్ కోర్సులను ప్రారంభించడం వల్లనే మేము కోర్సులు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు సాధించడం జరిగిందని చక్కటి విద్యతో పాటు, కెరీర్ గైడెన్స్ ఉండడం వల్లనే ఇది సాధ్యం అయిందని అందురు కృతజ్ఞతలు తెలియజేశారు. జనరల్ గ్రూపుల కంటే ఒకేషనల్ ఎగ్రూపులు చదవడం పల్ల తొందరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని విద్యార్థులు సూచించారు. స్కాలర్ షిప్ పైన విద్యనందిస్తూ పేద విద్యార్థుల కలలను సాకారం చేస్తున్న విస్ డమ్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కే విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను గత 26 సంవత్సరాల నుండి ఉన్నత విద్యనందిస్తూ వారి కలలను సాకారం చేసిన ఘనత కేవలం విస్ డమ్ జూనియర్ కళాశాలకే దక్కుతుందని ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం చాలా గర్వంగా ఉందని ఎంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడానికి సహకరించిన అధ్యాపకలకు, పోషకులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న రాయితీ సిలిండర్ల పట్టివేత



**జగిత్యాల, మార్చి 01(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు ప్రాంతాలలో డొమెస్టిక్ సిలిండర్ల ఉపయోగిస్తున్న వాణిజ్య సంస్థలు, హోటల్ లపై తనిఖీలు నిర్వహించి (21) కేసులు నమోదు చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా పౌరసరఫరాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పౌరసరఫరా నాయబ్ తహశీల్దార్, జగిత్యాల, మల్యాల, మెట్ పల్లి, పౌరసరఫరా ఇన్స్పెక్టర్, జగిత్యాల, మల్యాల, మెట్ పల్లి జగిత్యాల జిల్లా లోని పలు ప్రాంతాలలోని హోటల్ లలో తనిఖీలు నిర్వహించి(36) డొమెస్టిక్ సిలిండర్లను గుర్తించి (21) వ్యక్తులపై కేసులు నమోదు చేసి సిలిండర్లను స్వాధీన పరచుకొని సంబందిత గ్యాస్ ఏజెన్సీలకు భద్రతా నిమిత్తం అప్పగించినట్లు తెలిపారు. సబ్సిడీ సిలిండర్లు ను దుర్వినియోగం చేసే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు.

## నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించిన భార్య భర్తల అరెస్ట్

**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):**



కరీంనగర్ గాంధీ, నగర్ కి చెందిన సింగిరెడ్డి మోహన్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి వ్యాపారి వద్దనుండి 2016 లో గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాల కనకయ్య ముప్పై లక్షల రూపాయలు , 2017 లో మరల ఇరువై లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని హామీగా మాల కనకయ్య అతని భార్య మాల మంజుల తన పేరిట ఉప్పర మల్యాల రెవిన్యూ గ్రామ శివారులో వున్న మూడెకరాల ముప్పైతొమ్మిదిన్నర గుంటల భూమిని మోహన్ రెడ్డి పేరిట మార్టిగేజ్ చేయడమే గాక రెండు బ్యాంకు చెక్కులను సైతం ఇచ్చారు . ఇట్టి విషయాన్నీ దాచి పెట్టి అదే భూమిపై నకలు ధ్రువపత్రాలు సృష్టించి వేరే వ్యక్తులకు విక్రయించారని, విషయం తెలుసుకుని నిందితులను నిలదీసిన బాధితుడు మోహన్ రెడ్డిని చంపుతామని బెదిరింపులకు గురిచేసారని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగధార పోలీస్ స్టేషన్ నందు గురువారం నాడు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో ఫిర్యాదులో తెలిపిన విషయం వాస్తవమేనని తేలినందున భార్యాభర్తలయిన మాల కనకయ్య మాల మంజుల ఇరువురిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితులిద్దరికి 14 రోజుల రిమాండ్ విదించినందున, వారిని జైలుకు తరలించారు.

# అవని

## తెల్లజుట్టు ఎప్పటికీ నల్లగా ఉండాలంటే? 9 రోజులు ఇలా చేసి చూడండి..ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు..



ఈ రోజుల్లో తెల్ల జుట్టు అనేది సర్వసాధారణమైన సమస్య. చిన్నపిల్లల నుంచి యువతీ యువకుల వరకు తెల్లజుట్టు సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటారు. అనేక రకాల పోషకాల లోపం ఉంటే, వారిలో నెరిసిన జుట్టు సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. అవును, ఆయుర్వేద నిపుణులు సూచించిన కొన్ని హెూం రెమెడీలను ఉపయోగించడం ద్వారా మీరు బూడిద జుట్టు నుండి ఉపశమనం పొందవచ్చు. మీ తెల్ల జుట్టును నల్లగా చేసుకోవడం ఎలా? ఎలాంటి పద్ధతులు పాటించాలి మరియు ఏ పదార్థాలు అంటే ఏ ఇంటి నివారణలు ఉపయోగపడతాయి. మన పరిసరాల్లో లభించే పదార్థాలను ఉపయోగించి 9 రోజుల్లో తెల్ల జుట్టును శాశ్వతంగా నల్లగా మార్చడం ఎలాగో మేము మీకు తెలియజేస్తాము. అంబానీనా మాజాకా.. కొడుకు పెళ్ళిలో దిమ్మతిరిగే వెరైటీ ఫుడ్ మెనూ..ఒకటి రెండూ కాదు ఏకంగా 2500 రకాలు? హెూం రెమెడీని తయారు చేయడానికి ఏవైనా పదార్థాలు అవసరమని మీరు గమనిస్తే, అంటే సహజ రంగు, 50 గ్రాముల జామా ఆకు పేస్ట్, 50 గ్రాముల గోరింటాకు పొడి మరియు 50 నుండి 60 నిమ్మరసం కలపాలి. తర్వాత ఈ పేస్ట్‌ను ఇనుప పాత్రలో ఏడెనిమిది రోజులు ఉంచాలి, తద్వారా పేస్ట్ పూర్తిగా నల్లగా మారుతుంది. ఇందులో ఎలాంటి రసాయన పదార్థాలు కలపాల్సిన అవసరం లేదు కానీ సహజంగా అంటే సహజంగా నలుపు రంగులో ఉంటుంది కాబట్టి దీన్ని ఉపయోగించడం చాలా మంచిది. ఈ పేస్ట్ వల్ల ఎలాంటి దురద లేదా జుట్టు సమస్య ఉండదు. ఈ నల్లగా ఉండే మిశ్రమాన్ని మీ తలపై వెంట్రుకల మొదళ్ళ నుండి కొన వరకు అప్లై చేసి కాసేపు అలాగే ఉంచి తల స్నానం చేయండి. తలస్నానం చేసేటప్పుడు, తలస్నానానికి కుంకుడుకాయని ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీ తల వెంట్రుకలు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా పూర్తిగా నల్లగా మారుతాయి. బదులుగా మీ జుట్టు శాశ్వతంగా పూర్తిగా నల్లబడుతుంది. ఈ మిశ్రమాన్ని అప్లై చేయడం వల్ల జుట్టు నల్లబడటమే కాకుండా జుట్టు పెరగడానికి కూడా ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన జుట్టు కోసం ఏ ఆహారాలు తినాలి? తెల్లజుట్టుతో బాధపడేవారు జామకాయ తినాలి. అలాగే, గూస్బెర్రీ హెయిర్ మాస్క్ ఉపయోగించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు నల్లబడటమే కాకుండా మెరుస్తూ ఉంటుంది. మీరు సలాడ్లు, చేపలు మరియు మాంసం, పండ్లు మరియు ఆకుపచ్చ కూరగాయలు కూడా తినాలి. తెల్ల జుట్టుకు కూడా ఉల్లిపాయ ఎఫెక్టివ్ గా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఉల్లిపాయలో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని నివారించగలవు మరియు తెల్ల జుట్టును నల్లగా మార్చడంలో సహాయపడతాయి. తెల్ల మందారలో ఆయుర్వేద గుణాలు కూడా ఉన్నాయి. నెరిసిన జుట్టుతో బాధపడేవారు ఉసిరి పొడిని హెయిర్ డైలా చేసి వారానికోసారి వాడితే శాశ్వత ఉపశమనం కలుగుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

# ఛేంజ్ మేకర్ చెత్త బండి జయలక్ష్మి!



'చెత్తమ్మా.. చెత్త ' అరుపులాంటి పిలుపు. తలుపులు తెరుచుకున్నాయి. 'ఏంటే? చాలా రోజుల నుంచి రావట్లేదు' అడిగింది ఓ ఇంటి యజమాని. 'అమెరికా వెళ్లినా అమ్మగారూ' చెప్పిందా అమ్మాయి. అతిశయోక్తి కాదు. అబద్ధం లేదు. చెత్త ఏరుకునే ఆ బాలిక ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నది. ఆ మధ్య అమెరికాలోనూ పర్యటించింది. ఎన్నో వేదికలెక్కి ప్రసంగించింది. అవార్డులు గెలిచింది. అంతేనా, చిల్డ్రన్స్‌పార్లమెంట్‌కు ప్రధానిగా వ్యవహరించింది. ఛేంజ్ మేకర్ అవార్డు విజేత కూడా అయిన అరిపిన జయలక్ష్మి.. ఐఏఎస్ సాధించి తన జీవితాన్ని మార్చుకుంటానని చెబుతున్నది. రాయలసీమలోని చిన్న పల్లెటూరు మాది. ఉపాధి వెతుక్కుంటూ అమ్మానాన్న హైదరాబాద్ వచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ దగ్గర సింగరేణి కాలనీలో గుడిసె వేసుకున్నారు. బతుకుదెరువు కోసం ముగ్గు అమ్మడం మొదలుపెట్టారు. కొన్నాళ్లకు చెత్త ఏరే పనిలో చేరిపోయారు. ఆ సంపాదనతో పొట్టకూ బట్టకూ వెళ్లిపోతుంది. మా వాళ్లు వెనకేసింది లేదు. మేము ఉంటున్న గుడిసె ఒక్కటే మా ఆస్తి. వానొస్తే నీటి ధారలకు గిన్నెలు పెడతాం. చుట్టమొస్తే జాగాలేక అన్నయ్య పొరుగింట్లో తలదాచుకుంటాడు. చదువే ఆస్తి బిడ్డా! 'మీకేం ఇవ్వలేం. బాగా చదివిస్తాం. మీరే స్వశక్తితో ఎదగాలి. అసలైన ఆస్తి అక్షరం ఒక్కటే' అని స్పష్టంగా చెప్పారు నాన్న. అన్నయ్యను, నన్ను, చెల్లిని మలక్‌పేట ప్రభుత్వ స్కూల్‌లో చేర్పించారు. మాది చెత్త ఏరుకునే కుటుంబమని తెలిసి.. తోటి విద్యార్థులు చులకనగా చూసేవాళ్లు. ఇంకొంతమంది మాట్లాడటమే మానేశారు. ఆ వివక్షను చిరునవ్వుతో భరించాను. మాకూ కష్టం తెలియాలనే ఉద్దేశంతో చిన్నప్పుడే మమ్మల్ని చెత్త పనిలో దించారు నాన్న. ఏడో తరగతి నుంచీ వెళు న్నా. దీనివల్ల కొన్నిసార్లు బడికి ఆలస్యం అయ్యేది. టీచర్లు కోపగించుకునేవారు. మేం చెత్త సేకరించే కాలనీ వాళ్లు మాత్రం ఇప్పటికీ మా చదువులకు సహకరిస్తున్నారు. పుస్తకాలకు, బట్టలకు తమవంతు సాయం చేస్తారు. పిల్లల ప్రధానిని.. పిల్లి గుడిసెల బస్తీలో మా అమ్మమ్మ ఉంటుంది. అక్కడ ఒక ఎన్జీవో పేద పిల్లలకు ట్యూషన్లు చెబుతున్నది. ఆ ట్యూషన్‌లో తరచూ వేడుకలు జరిగేవి. పిల్లల పాటకు నేను డప్పు కొట్టే దాన్ని.'నువ్వు చాలా యాక్టివ్‌గా ఉన్నావు. బాగా మాట్లాడుతున్నావు. చిల్డ్రన్స్ పార్లమెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటే బావుంటుంది' అని సలహా ఇచ్చారు వాళ్లు. దీంతో ఉత్సాహంగా పేరు నమోదు చేసుకున్నాను. ఓటింగ్‌లో పిల్లల పార్లమెంట్‌కు ప్రధానిగా ఎంపికయ్యాను. మా సంస్థ ప్రతి సంవత్సరం ఒక లక్ష్యాన్ని ఎంచుకుని పని చేస్తుంది. పదిహేను రోజులకు ఒకసారి బస్తీ సమస్యలు చర్చించుకుంటాం. బస్తీలో దోమల్ని నిర్మూలించాలని మా క్యాబినెట్ తీర్మానించింది. ఆ మేరకు, అప్పటి జీహెచ్‌ఎంసీ కమిషనర్ దానకిశోర్ సార్‌కు వినతిపత్రం ఇచ్చాం. మా బస్తీకి ఫాగ్ మెషీన్ పంపారాయన. అది నా మొదటి విజయం. ఆ తర్వాత, 2.5 లక్షల మంది బాల పౌరులకు ప్రాతినిధ్యం వహించే ప్రపంచ స్థాయి చిల్డ్రన్స్ ప్రైమ్ మినిస్టర్‌గా కూడా ఎంపికయ్యాను. ఇందులో వివిధ దేశాల విద్యార్థులు క్యాబినెట్ మంత్రులుగా ఉంటారు. ఆన్‌లైన్‌లో మా పార్లమెంట్ సమావేశాలు జరిగేవి. నేను చాలా ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దివ్యమైన సలహా.. కొవిడ్‌తో మా కార్యకలాపాలు తగ్గాయి. దీంతో నా పదవీ కాలాన్ని పొడిగించారు. ఆ ఏడాది అంగన్‌వాడీల సమస్యల్ని తీసుకున్నాం. చాలా బస్తీలు తిరిగి సర్వే చేశాం. 21 ప్రాంతాల్లో కొత్త అంగన్‌వాడీల అవసరం ఉందని, 56 అంగన్‌వాడీల్లో బ్రేక్‌ఫాస్ట్ సౌకర్యం కల్పించాలని చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి దివ్యా దేవరాజన్ మేడమ్‌ను అడిగాం. ఆమె సానుకూలంగా స్పందించారు. 'వాతావరణ మార్పుల గురించి రెండు నిమిషాల వీడియో తీసి బ్రిటిష్ హైకమిషన్ నిర్వహిస్తున్న ఓ పోటీకి పంపించు. నీకు కావాల్సిన టెక్నాలజీ సపోర్ట్ మేం ఇస్తాం' అని నాకు సలహా ఇచ్చారు కూడా. దివ్య మేడమ్ చొరవతో ఒక వీడియో చేశాను. పోటీలో రెండో స్థానం వచ్చింది. బ్రిటిష్ హై కమిషన్ వాళ్లు పార్టీకి ఆహ్వానించారు. నా నేపథ్యం తెలుసుకుని ఆశ్చర్యపోయారు. ఛేంజ్ మేకర్ అవార్డుకు దరఖాస్తు చేయమని సూచించారు. 2021లో ఛేంజ్ మేకర్ అవార్డు వచ్చింది. తెల్లవారు జామున నాలుగు గంటలకే నిద్ర లేస్తాను. నేను, నాన్న, అమ్మ, అన్నయ్య, చెల్లి చెత్త బండి తీసుకుని.. మా ఇంటికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కాలనీకి వెళ్తాం. నాలుగొందల ఇండ్లు తిరిగి చెత్త సేకరిస్తాం. ఇంటికి రాగానే చకచకా సిద్ధమైపోయి.. గంటన్నరలో కాలేజీలో ఉంటాను. బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్‌లో బీఏ సెకండ్ ఇయర్ చదువుతున్నా. ఏదైనా సమస్యతో అధికారులను కలిసినప్పుడు చిన్న ఫోన్‌కాల్‌తోనే పని జరిగి పోతుంది. అది చూశాక.. ఐఏఎస్ ఆఫీసర్ కావాలని నిర్ణయించుకున్నా. నలుగురూ సహకరిస్తే కచ్చితంగా లక్ష్యాన్ని సాధిస్తాను. అమెరికాలో.. రెండేండ్ల క్రితం.. యునైటెడ్ స్టేట్స్, ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ 'గాంధీ కింగ్ ఎక్స్ఛేంజ్ ఇనీషియేటివ్ స్కాలర్‌షిప్' కోసం దరఖాస్తు చేశాను. నాలుగొందల మందిలో పదిమంది ఎంపికయ్యారు. వారిలో నేనూ ఒకదాన్ని. మా బృందం 14 రోజులు ఢిల్లీలో, 14 రోజులు అమెరికాలో పర్యటించింది. మానవ హక్కులు, గాంధీయిజం, మార్టిన్ లూథర్ కింగ్ పౌర హక్కుల ఉద్యమాల గురించి అధ్యయనం చేసింది.

## ముఖంలో ఈ లక్షణాలు కనిపిస్తే మీ కడుపులో క్యాన్సర్ కణితి పెరుగుతోందని అర్థం...జాగ్రత్త!



కడుపు క్యాన్సర్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు, క్యాన్సర్ కణాలు సాధారణంగా మీ కడుపు లైనింగ్‌లో ప్రారంభమైనప్పుడు సంభవిస్తుంది. క్యాన్సర్ అభివృద్ధి చెందుతున్నప్పుడు, అవి మీ కడుపు గోడలలోకి లోతుగా పెరుగుతాయి. పొట్ట క్యాన్సర్ కడుపులోని ముఖ్యమైన భాగాన్ని, అన్నవాహిక కలిసే ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివరించలేని బరువు తగ్గడం మరియు కడుపు నొప్పి వంటి సాధారణ కడుపు క్యాన్సర్ లక్షణాలు తరచుగా ప్రారంభ దశలో కనిపించవు. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముఖ చర్మ సమస్యలతో ముడిపడి ఉంది మరియు వ్యాధి యొక్క ప్రారంభ దశలలో ఒకటి. ధర తక్కువ ప్రయోజనాలు ఎక్కువ..ముఖ్యంగా బరువు తగ్గించడంలో దిట్టైన పండు ప్రైమరీ గ్యాస్ట్రిక్ లింఫోమా, గ్యాస్ట్రోఇంటెస్టినల్ స్ట్రోమల్ ట్యూమర్ మరియు పొట్టలోని న్యూరోఎండోక్రిన్ (కార్సినోయిడ్) ట్యూమర్‌లతో సహా అనేక రకాల కడుపు క్యాన్సర్‌లు ఉన్నాయి. చర్మంపై కనిపించే కడుపు క్యాన్సర్ లక్షణాలు కడుపు క్యాన్సర్ శోషరస కణుపులకు వ్యాపిస్తుంది మరియు చర్మం ద్వారా మీరు అనుభూతి చెందే గడ్డలను కలిగిస్తుంది. క్యాన్సర్ కాలేయానికి వ్యాపిస్తుంది మరియు చర్మం మరియు కళ్ళలోని తెల్లటి పసుపు రంగుకు కారణమవుతుంది. చాలా మందికి తక్కువ మొత్తంలో ఆహారం తీసుకున్న తర్వాత త్వరగా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. వైద్యుల ప్రకారం, తక్కువ హిమోగ్లోబిన్ కూడా ప్రాణాంతక వ్యాధికి ముఖ్యమైన లక్షణం. మీరు ప్రారంభంలో మీ కడుపులో క్యాన్సర్ కణితిని అనుభవిస్తారు? వైద్యుల అభిప్రాయం ప్రకారం, క్యాన్సర్ ఎంత ముదిరిపోయిందనే దానిపై ఆధారపడి, శారీరక పరీక్షలో మీరు మీ కడుపు నిండిన అనుభూతిని పొందవచ్చు. తరచుగా, లక్షణాలు మీ కడుపులోని అనుభూతులను గుర్తించినట్లయితే, మీ కడుపు తరచుగా ఉబ్బినట్లు, నిండుగా లేదా బాధాకరంగా ఉంటుంది. నొప్పి స్వల్పంగా ప్రారంభమవుతుంది మరియు వ్యాధి ముదిరే కొద్దీ తీవ్రమవుతుంది. కడుపు క్యాన్సర్‌కు కారణమేమిటి? మీ కడుపు కణాల లో జన్యు పరివర్తన సంభవించినప్పుడు కడుపు క్యాన్సర్ అభివృద్ధి చెందుతుందని నిపుణులు అంటున్నారు మరియు మ్యుటేషన్ కారణంగా, కణాలు వేగంగా పెరుగుతాయి మరియు చివరికి చనిపోయే బదులు కణితి ఏర్పడతాయి. మీ శరీరంలో క్యాన్సర్ ఎలా వ్యాపిస్తుంది? వైద్యుల ప్రకారం, క్యాన్సర్ మీ శరీర కణజాలం ద్వారా వ్యాపిస్తుంది మరియు పరిసర ప్రాంతాల్లో మరింత పెరుగుతుంది. ఇది మీ శోషరస వ్యవస్థలోకి ప్రవేశించడం ద్వారా ప్రారంభమైన చోట నుండి వ్యాపిస్తుంది, ఆపై మీ రక్తనాళాల ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు అది ప్రారంభమైన ప్రదేశం నుండి ప్రయాణిస్తుంది. ప్రమాద కారకాలు ఎవరైనా కడుపు క్యాన్సర్‌ని పొందుతున్నప్పటికీ, నిర్దిష్ట జనాభా కారకాలు మీ ప్రమాదాన్ని పెంచుతాయి, ప్రత్యేకించి మీరు 65 ఏళ్లు పైబడినట్లయితే. మరొక ప్రధాన ప్రమాద కారకం మీ ఆహారపు అలవాట్లు. ఇందులో ఉప్పును ఎక్కువగా తినడం, స్మోక్డ్ ఫుడ్స్ మరియు ఊరగాయలు ఉన్నాయి.

## బీపీకి చాయ్ చికిత్స

అధిక రక్తపోటు అనగానే గుండె వేగం పెరుగుతుంది. ఆ ప్రభావం అలాంటిది మరి! శారీరక శ్రమ కరువైన జీవనశైలికి పోషకాలు లేని ఆహారం తోడు కావడం వల్ల అధిక రక్తపోటు సమస్య ఎక్కువగానే కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో రక్తపోటును నియంత్రించేందుకు రకరకాల మార్గాలు వినిపిస్తున్నాయి. వాటిలో ఒకటి సెలరీ టీ. సెలరీ అనేది ఓ రకమైన తోటకూర. ఒకప్పుడు పెద్దగా తెలియకపోయినా, ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్నది. పొడి లేదా రసం రూపంలోనూ లభిస్తున్నది. వంద గ్రాముల సెలరీ ఆకులను సన్నగా తరిగి పెట్టుకుని, 50 గ్రాముల ఖర్జూరం ముక్కలను సిద్ధం చేసుకోవాలి. ఓ లీటరు నీటిలో మిశ్రమాన్ని అరగంట సేపు మరిగించాలి. మూడుసార్లు ఆ పానీయాన్ని తాగొచ్చు. ధమనులను ఆరోగ్యంగా ఉంచే శక్తి ఈ ఆకుకూరకు ఉందని అంటారు. ఇక ఖర్జూరాలలో ఉండే పొటాషియం ఒంట్లోని సోడియం నిల్వలను నియంత్రణలో ఉంచి.. రక్తపోటును అదుపు చేస్తుందని నిపుణుల మాట.




# మార్కెట్

## పేటీఎం, పీపీబీఎల్ ఒప్పందం రద్దు..




సమస్యాత్మకమైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ మాతృ సంస్థ అయిన వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ అధికారిక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తన అనుబంధ సంస్థ అయిన పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపివేసింది. వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెట్ బోర్డ్ మార్చి 1న ఒప్పందాల రద్దును ఆమోదించింది. పేటీఎం ఇతర బ్యాంకులతో కొత్త భాగస్వామ్యాలను ఏర్పరుచుకుంటుందని బోర్డు పేర్కొంది. స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఈ విషయాన్ని పేర్కొంది. "మార్చి 01, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డ్, సర్క్యులేషన్ ద్వారా, దాని అనుబంధ సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపివేయడాన్ని ఆమోదించింది" అని వన్ 97 కమ్యూనికేషన్ వివరించింది. డిపెండెన్సీలను తగ్గించడానికి పేటీఎం, పీపీబీఎల్ వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను ముగించాలని నిర్ణయించుకున్నాయి. పేటీఎం యాప్, పేటీఎం క్యూఆర్, పేటీఎం సౌండ్‌బాక్స్, పేటీఎం కార్డ్ మెషీన్‌లతో సహా వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని సేవలు నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయని పేటీఎం స్పష్టం చేసింది. పేటీఎం తన కస్టమర్ల కోసం మార్కెట్-లీడింగ్ ఇన్నోవేషన్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ సొల్యూషన్స్, అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి 26న వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తన అసోసియేట్ బ్యాంక్, పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్, దాని డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించినట్లు ప్రకటించింది. కొత్త నియామకాల్లో మాజీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ అధికారి దేబేంద్రనాథ్ సారంగి, బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఉన్నారు. శుక్రవారం పేటీఎం స్టాక్ 4 శాతం పెరిగింది.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



స్టాక్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల 41 నిమిషాలకు బీఎస్ఈ సెన్సెక్స్ 451 పాయింట్ల వృద్ధి చెంది 72951 వద్ద ట్రేడవుతోంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 152 పాయింట్లు పెరిగి 22135 వద్ద కొనసాగుతోంది. బీఎస్ఈ 30 ఇండెక్స్ లో టాటా స్టీల్, ఎల్ అండ్ టీ, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, ఎంఅండ్ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐఎన్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, అల్ట్రాటెక్స్ సిమెంట్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, టీసీఎస్, నెస్లే ఇండియా, రిలయన్స్, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ యూనిలివర్, ఏసియన్ పెయింట్స్ లాభాల్లో ట్రేడవుతోన్నాయి. హెచ్ సీఎల్ టెక్, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్ నష్టాల్లో కొనసాగుతోన్నాయి. ఆటో, పవర్, మెటస్ స్టాక్స్ రాణిస్తున్నాయి. ఇన్ఫో సిస్టమ్స్ రూ. 582 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. ఇది ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ. 488.3 కోట్లతో పోలిస్తే 19 శాతం పెరిగింది. నికర లాభం కూడా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి 14.91 శాతం పెరిగి రూ.87 కోట్లకు చేరుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.75.8 కోట్లుగా ఉంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ 25,14,365 ఈక్విటీ షేర్లను సుమారు రూ. 431 కోట్లకు కొనుగోలు చేసింది. తత్ఫలితంగా, లాంబార్డ్ బ్యాంక్ అనుబంధ సంస్థగా మారింది. ఫిబ్రవరి 27న ఐసీఐసీఐ లాంబార్డ్‌లో 80,98,658 ఈక్విటీ షేర్లను రూ.1,356 కోట్లకు కొనుగోలు చేసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ సబ్సిడరీ వైజాగ్ టెక్ పార్క్‌లో తన 100% వాటాను అదానీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్స్‌కు రూ.150.81 కోట్లకు మళ్లించింది. దీంతో వైజాగ్ టెక్ పార్క్ అనుబంధ సంస్థగా నిలిచిపోయింది. అనుబంధ సంస్థ గోద్రెజ్ క్యాపిటల్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ తన వాటాను 87.23% నుండి 89.48%కి పెంచుకుంది. ఇది జూన్ 2023 నుండి ఫిబ్రవరి 2024 వరకు పేర్కొన్న 2.25% వాటాను కొనుగోలు చేసింది. గోద్రెజ్ క్యాపిటల్ అనేది గోద్రెజ్ హౌసింగ్ ఫైనాన్స్, గోద్రెజ్ ఫైనాన్స్ ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న ఒక ప్రధాన పెట్టుబడి సంస్థగా ఉంది. దాని అనుబంధ సంస్థ, పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క స్వతంత్ర కార్యకలాపాల పట్ల తమ విధానాన్ని బలోపేతం చేయడానికి అదనపు చర్యలను తీసుకుంటోంది.

### బంగారం ప్రియులకు షాక్.. పెరిగిన ధర..

బంగారం ధర పెరిగింది. 2024 మార్చి 1న పుత్తడి ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర దాదాపు రూ.63,150కి పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల స్వర్ణం ధర రూ. 57,900గా ఉంది. వెండి కిలో రూ.74,500కి చేరుకుంది. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,170 గా ఉంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 57,910 గా ఉంది. 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.6,317 గా ఉంది. ఢిల్లీలో, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,050గా ఉంది అదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 63,310 గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,900గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. ఒక్కో ఔన్స్‌కి 22.96 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. బంగారం ధర డిసెంబరు 28న బంగారం ధరలు రూ.64,250గా ఉండేది. ఆ తర్వాత తగ్గుతూ పెరుగుతూ వస్తోంది. బంగారం ధరను తెలుసుకునే ముందు దాని స్వచ్ఛత గురించి తెలుసుకోవాలి. పుత్తడిలో నాణ్యతలో చాలా రకాలు ఉంటాయి.



### అందనంత స్పీడ్‌లో దూసుకెళ్తున్న ఎకానమీ.. లక్ష్య ఛేదన దిశగా దూకుడు


కరోనా అనంతర పరిణామాల వల్ల ప్రపంచం అంతా ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. అయితే అందుకు భిన్నంగా భారత్ విజయపథంలో దూసుకుపోతోంది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. తాజాగా రిలీజ్ అయిన జీడీపీ డేటా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2023-24 ఆర్థిక ఏడాది మూడవ త్రైమాసికంలో భారత్ 8.4 శాతం వృద్ధిని సాధించి అంచనాలను అధిగమించింది. గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన 4.3 శాతంతో పోలిస్తే గణనీయమైన అభివృద్ధిని నమోదు చేసింది. బలమైన దేశీయ డిమాండ్, అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, స్థిరమైన రాజకీయ వాతావరణం సహా అనేక సానుకూల పరిణామాలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దేశ ఆర్థిక పనితీరును ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇందుకు అనుగుణంగా కూడా తన అంచనాలను సవరించింది. ప్రారంభంలో 7.3 శాతమని భావించగా ఇప్పుడు దానిని కాస్తా 7.6 శాతానికి పెంచింది. ఈ ఆకర్షణీయమైన వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో పలు కీలక రంగాలు కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి ఉత్పాదక రంగం బలమైన పనితీరును ప్రదర్శించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అదనంగా మైనింగ్, క్వారీయింగ్, నిర్మాణ రంగాలు కూడా తమవంతు పాత్ర పోషించాయి. 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కాగా ఇది ఎంతో దూరం లేదని అర్థమవుతోంది.

## కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**




**సుల్తానాబాద్,మార్చి 1 (నినాదం న్యూస్):**
ఉన్నత లక్ష్యాలు సాధించా లన్న కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఆల్ఫో ర్స్ పాఠశాలలో శుక్రవారం కార్డియాల్ పేరిట టె న్త్ విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లా డుతూ సమాజంలో విప్లవాత్మక మార్పులు చో టు చేసుకుంటున్నాయని వాటికనుగుణంగా మ న లక్ష్యాలతో ముందుకు పోతే విజయం మన ముందు తలవంచుతుందని విద్యార్థులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల రోజులు కీలకమని మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అంత కుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా అనంతరం విద్యార్థులు పాటలకు అనుగుణంగా ప్రదర్శించిన నృత్యాలు పలువు రిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## రామగుండం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛభారత్



గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్): కార్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఆదేశించారు . రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే వచ్చి కమిషనర్ తో పాటు అధికారులు , సిబ్బంది చీపురు పట్టి శ్రమ దానం చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయం లోపలా బయటా చెత్తా చెదారం తొలగించి , బూజు దులిపి పరిశుభ్రం చేశారు.. ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు , ఎస్ ఇ చిన్నా రావు , సెక్రెటరీ రాజు , అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , సూపరింటెండెంట్ మనోహర్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , నగర పాలక సంస్థ వివిధ విభాగాల సిబ్బంది పాలుపంచుకున్నారు.

## విద్యార్థులు యువకులు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుంది

**-ఎంపీపీ కొండా శంకర్**



**మంథని మార్చి 1 (నినాదం న్యూస్):**
విద్యార్థులు యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. శుక్రవారం మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో ప్రారంభమైన ఈపిఎల్10 క్రికెట్ టోర్నమెంట్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువకులు విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని వారు అన్నారు. చదువుతో పాటు క్రీడాకారులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారని వారు తెలిపారు. ఈపీఎల్ పదవసారి నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఎం పి టి సి చైతన్య ప్రభాకర్ రెడ్డి మాజీ ఉప సర్పంచు పెరవెన రాజేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయి

**-ఎంపీపీ కొండ శంకర్**




**మంథని మార్చి 1 (నినాదం న్యూస్):**
శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఖాన్సాయిపేట సూరయాపల్లి గద్దలపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. రాబోయే రోజులలో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని వారన్నారు. నిరంతరం మంత్రి శ్రీధర్ బాబు మంథని అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి , మండల అధ్యక్షులు ఆయలి ప్రసాద్,ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముఖ్యనాయకులు, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండేళ్లలో సుల్తానాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలను తీసుకు రావడమే లక్ష్యం
- ప్రజల చిరకాల కోరిక అయిన ఆధార్ సెంటర్ ను తహసీల్దార్ కార్యాలయంలో పున ప్రారంభించిన ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, మార్చి 01 (నినాదం న్యూస్):**
రెండేళ్లలో సుల్తానాబాద్ మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ధీ మా వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రం లోని తాహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సెం టర్ ను పునప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో గత ప్ర భుత్వం నాయకుల నిర్లక్ష్యంతో ఆధార్ సెంటర్ వేరే ప్రాంతానికి తరలిపోయిందని,సుల్తానాబా ద్,ఎలిగేడు మిగితా మండలాల ప్రజలకు ఆధార్ సెంటర్ లేక నానా ఇబ్బందులు పడ్డారని,ఎన్నిక ల ముందు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్ఞన్న నినాదంతో ప్రతి గడపకు వెళ్ళిన ప్పుడు పట్టణానికి సంబందించి ఆధార్ సెంటర్, పోస్టుమార్టం సెంటర్,అంగన్వాడీ ఐసిడిఎస్ సెం టర్,ఆర్ ఎన్ బి డి ఈ,ఆర్డబ్ల్యూఎస్ డ్రింకింగ్ వా టర్,ఐ బీ ఇరిగేషన్ కార్యాలయాలు వేరే ప్రాంతా లకు తరలిపోవడం నా దృష్టికి వచ్చిందని అన్నా రు. ఆధార్ సెంటర్, పోస్టుమార్టం సెంటర్ తిరిగి సుల్తానాబాద్ కు తీసుకు వచ్చిన ఘనత కాంగ్రె స్ పార్టీదేనని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో సుల్తానాబాద్నుండి తరలిపోయిన కార్యాలయాలను తీసుకువస్తాం హామి ఇచ్చారు. మండల కేం ద్రంలో ఆర్టీసీ లగ్జరీ,గరుడ బస్సులు ఏవి ఏవి ఆ గడం లేదో సంబంధింత మంత్రి తో మాట్లాడి బ స్సులు ఆగేలా కృషి చేస్తానని అన్నారు. ఈ ఆధా ర్ సెంటర్ రావడానికి కృషి చేసిన తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి కి ప్రజాప్రతినిధులకు ఎమ్మె ల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేసవికాలం లో సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు మంచి నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి మినిపాల స్వరూప ప్రకాశరావు,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ చైర్ప ర్సన్ బిరుదు సమతా కృష్ణ,మున్సిపల్ కమిష నర్ వేణుగోపాల్, కాంగ్రెస్ శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్,దామోదర్ రావు,చిలుక సతీష్,వేగో ళం అబ్బయ్యగౌడ్,పన్నాల రామన్న, అమ్మిరి శె ట్టి రాజలింగు,కుమార్ కిషోర్,ఎంపీటీసీ పులి అ నూష, తోపాటు కౌన్సిలర్స్ నిషాద్ రఫీక్,చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య,దుగ్యా ల సంతోష్ రావు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్లు, మేయర్



**గోదావరిఖని, మార్చి 01 (నినాదం న్యూస్):**
రామగుండం నగర అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి తో పాటు వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆయన చిత్రపటానికి రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్ , పలువురు కార్పొరేటర్లు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే రామగుండం నియోజకవర్గానికి సుమారు రూ . 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం వెనుక స్థానిక ఎం ఎల్ ఎ. ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కృషి , జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం ఉన్నాయని అన్నారు. నగర పాలక సంస్థకు మంజూరైన నిధులతో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. 29 వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రామగుండం నగరానికి 126 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని రానున్న 4 సంవత్సరాల 10 నెలల కాలంలో వందల కోట్ల రూపాయలు రామగుండం నగర అభివృద్ధి కి కేటాయించడం జరుగుతుందనడానికి ఇది నిదర్శనమని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి నిధులు మంజూరు కావడంలో స్థానిక శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిని గమనించి ఆయన వెన్నటి ఉండి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవితా సరోజినీ , బాల రాజ్ కుమార్ ముస్తాఫా మహమ్మద్, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , అడ్డాల రామస్వామి సలీం , నీలం గణేష్ , పొన్నం లక్ష్మణ్ గౌడ్ , గణముక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐజీ బాధ్యతలు స్వీకరించిన రామగుండం సీపీ




**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):**
రామగుండం పోలీస్ కమిషనర్ గా ఫిబ్రవరి 14 వ తేదిన డిఐజి హోదాలో భాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐజీగా పదోన్నతి పొందిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్. శుక్రవారం ఐజీ హోదాలో కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు. . ముందుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సాయుధ పోలీసుల గౌరవాన్ని స్వీకరించిన పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఐజీని రామగుండం పోలీస్ కమిషనరేటు చెందిన పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, సిసి ఎస్ ఏసీపీ వెంకటస్వామి, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు తో పాటు,ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ ఐలు, సబ్-ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్. ఓ. ప్లాంట్ ద్వారా కుందనపల్లి ప్రజల మంచినీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే



**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):** రామగుండం రూరల్:- అంతర్గాం మండలంలోని కుందనపల్లి గ్రామంలో కుందన్ పల్లి తాగునీటి వసతి సౌకర్యార్థం గతంలో తాగునీటి కొరకై ఎన్నో అవస్థలు పడినటువంటి సందర్భంలో 3 వేల కుటుంబాలు మంచి నీరు తాగే విదంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఎన్టిపిసి వారి సౌజన్యంతో సి.ఎస్.ఆర్. సి.డి నిధులతో 14 లక్షల రూపాయలతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా త్రాగునీటి వసతినిలి ప్రారంభించి కుందనపల్లి గ్రామస్తులకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన అన్నివేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేయడం జరిగినది. మంచినీటి వసతి సదుపాయాన్ని ఏర్పాటు చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్. టి.పి.సి. యాజమాన్యం అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ఉన్నత స్థాయి నాయకులతోపాటు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు, యువతులు సమస్యలపై పోలీస్‌లను సంప్రదించండి!

- ఎస్పీ సురేష్‌కుమార్



**కొంరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మార్చి 01( నినాదం న్యూస్):**
మహిళలు, యువతులు సమస్యల పై నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి అని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాగింగ్ ,ఈవ్ టీజింగ్ కు గురైతే జిల్లా షి టీం మొబైల్ నంబర్ 872670564 లేదా డయల్ 100 కు సంప్రదించాలి అని సూచించారు. మహిళల రక్షణ కోసం షి టీం,యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ టీం పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినిలు మహిళలు అన్యాయానికి గురైతున్నపుడు భయపడవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల ,పాఠశాల విద్యార్థులను ర్యాగింగ్ ,ఈవ్ టీజింగ్, ఫోక్సో,షి టీం యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరిలో షి టీం 03 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. 66 హాట్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాలను తరచుగా పోలీసులు సందర్శించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తారు అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 23 అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించామన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయం పోలీస్ శాఖ పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు, యువతులు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్ వాట్స్ అప్ , ఇన్స్టా గ్రం వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలి,ఫోటోలు వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తి గత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా కలవలేనీ వారు డయల్ 100 సమాచారం ఇవ్వాలని తెలిపారు. వారీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## సాలిగాంలో తుపాకీ కాల్పుల కేసు చేదించిన పోలీసులు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని సాలిగాం గ్రామంలో గొలేటి శంకర్ దంపతులను రెండు రోజుల క్రితం తుపాకీతో బెదిరించి కాల్పులు జరిపి పరారైన నిందితుడిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గొలేటి శంకర్ లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని,వారిలో పెద్ద కుమార్తె అయిన బేబీ ని బెల్లంపల్లి మండలంలోని మాలగురిజాలకు చెందిన గోమాస నరేందర్ అనే వ్యక్తికి 2016లో ఇచ్చి వివాహం జరిపించారని, వివాహం అయినప్పటి నుండి నరేందర్ తన భార్యను,అత్త,మామలను ఆస్తి,అదనపు కట్నం కోసం వేధించేవాడని తెలిపారు. ఫిబ్రవరి 27న అర్ధరాత్రి నరేందర్ తన దగ్గర ఉన్న పిస్టల్ తో సాలిగాంలోని తన అత్తగారింటికి వచ్చి అత్తా,మామలను చంపుతానని బెదిరించి,ఇంటి ముందు పిస్టల్ తో 2రౌండ్ల కాల్పులు జరిపి నరేందర్ తన స్నేహితుడు కోడి మహేష్ తో కలిసి కరీంనగర్ లోని తన ఇంటికి వెళ్ళాడని తెలిపారు. ఈ సంఘటన విషయమై గోలేటి శంకర్ ఫిబ్రవరి 28న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థుడైన గోమాస నరేందర్ ను పట్టుకున్నామన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి బాధ్యతల స్వీకరణ!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి మార్చి 01(నినాదం న్యూస్)**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారిగా భిక్షపతి ,శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించినారు. గత కొన్ని నెలలుగా ఇంఛార్జిలతో పాలన కొనసాగించారు,రెగ్యులర్ పంచాయతీ అధికారి లేకపోవడంతో గ్రామ పంచాయితీలలో అభివృద్ధి కుంటుపడింది. ఇంఛార్జి అధికారుల పాలన వలన ఎటువంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేక పోవడంతో ,ముఖ్యమైన పనులను వాయిదా వేయడంతో ,అభివృద్ధి పనులు వెనుకబాటు పట్టాయి. పార్లమెంట్ ఎన్నికలు నేపద్యంలో బదిలీ పై జిల్లా పంచాయతీ అధికారి రావడంతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నారు.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖ ప్రారంభం



**సిర్పూర్,మార్చి01(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్టణంలోని చిలువేరు మార్గ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (భారత ప్రభుత్వ రంగ సంస్థ) శాఖ మరియు %ూవీ% ను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి శాఖను కాగజ్ నగర్ పట్టణంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని, వెనకబడిన ప్రాంతం కాబట్టి నిత్యం అందుబాటులో ఉండి ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలని సిబ్బంది కి సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శుశాంత్ కుమార్ గుప్తా, బ్యాంక్ మేనేజర్ నగేష్, వ్యాపారస్తులు చిలువేరు సత్యనారాయణ, రాచకొండ గిరీష్, చిలువేరు గంగన్న, పోలాడి హన్మంత రావు, కాసనగొట్టు వెంకటరమణ, గజ్జల సురేష్, చిలువేరు ప్రవీణ్, శివ, అరుణ్ లోయ, శివ గౌడ్, అల్లాడి రాజు, జాడి దీపక్, కొండ తిరుపతి, పెద్ది హరీష్, రాచర్ల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న ఉపాధ్యాయ వృత్తి సాధించిన అర్జున్

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం19వ వార్డులోని బెల్లంపల్లి బస్తీకి చెందిన దేవునూరి అర్జున్ అలవోకగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. చదువుకునే సమయంలోనే 5సంవత్సరాల క్రితం అతని తల్లిదండ్రులు మల్లయ్య,ఓదెమ్మ లు మరణించినప్పటికీ కృంగిపోకుండా చదువులు పూర్తిచేసి ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాడు. ఈ క్రమంలో మొదటగా 2019లో పంచాయితీ సెక్రెటరీ ఉద్యోగాన్ని సాధించినప్పటికీ ఉపాధ్యాయ వృత్తి మీద మక్కువతో ఎంతో శ్రమించి 2023సంవత్సరంలో గురుకుల టిజిటి,పిజిటి,జూనియర్ లెక్చరర్ పోటీ పరీక్షలకు హాజరయ్యారు. మొదటగా పిజిటి సోషల్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా 14వ ర్యాంక్ సాధించి,ఫిబ్రవరి15న హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో ముఖ్యమంత్రి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అదేవిధంగా 2024టిజిటి సోషల్ లో185మార్కులతో ఉన్నత స్థానంలో ఉన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల జూనియర్ కామర్స్ లెక్చరర్ ఫలితాలలోను ఉత్తమ ఫలితాలు సాధించి ఎంపికైన దేవునూరి అర్జున్ ను స్థానిక19వ వార్డు కౌన్సిలర్ కొమ్ముల సురేష్ ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## దళితులను 100 సంవత్సరాలు వెనక్కి నెట్టిన బిజెపి

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):**
ఎబిసిడి వర్గీకరణ పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం దళితులని మోసం చేస్తుందని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి,రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ లు మాట్లాడుతు బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను బిజెపి పార్టీలో చేర్పించుకుంటు మోసం చేస్తుందని అన్నారు.

# బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- అనుమతి లేకుండా డ్రోన్,డిజె సౌండ్స్ వాడొద్దు
- రామగుండం సీపీఎం శ్రీనివాసులు ఐపిఎస్



**పెద్దపల్లి, మార్చి 01 (నినాదం న్యూస్) :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యపానం చేసే వారుపడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు మార్చి ఒకటి నుండి ఏప్రిల్ ఒకటి తారీకు వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %×జూ౯%,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు వచ్చే నెల రెండు తారీకు వరకు ఉంటుందని పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. నిబంధనలు ఎవరు ఉల్లంఘించకూడదని ఈ సందర్భంగా సిపి తెలిపారు

## మట్టి రోడ్డు లేని
# నియోజకవర్గంగా పెద్దపల్లి



**ఎమ్మెల్యే విజయ రమణారావు**

**పెద్దపల్లి, మార్చి 01 ( నినాదం న్యూస్):** రానున్న ఐదు సంవత్సరాలలో పెద్దపల్లి నియోజక వర్గాన్ని మట్టి రోడ్డు లేని నియోజకవర్గంగా మార్చేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఓదెల మండలంలోని భాయమ్మపల్లి గ్రామంలో నూతనంగా అంతర్గత సీ.సీ రోడ్డు ఐదు లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందుర్తి గ్రామంలో అంతర్గత సీ.సీ రోడ్డు ఐదు లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక దందాలో నా పేరు వాడితే తోలు తీస్తా

**-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ దుర్గం విజయ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. గత సర్వసభ్య సమావేశాల కంటే ఈ సర్వసభ్య సమావేశం ఎంతో ఘాటుగా సాగింది. ప్రతి ఒక్క అధికారిని ఓపికతో వివరణ అడుగుతూ సుమారు నాలుగు గంటల పాటు పూర్తి సహనంతో ఓపికతో కూర్చొని గతంలో ఉన్న అవకతవకలను ఇప్పుడు ఎలా చేయాలనే అంశంపై క్లుప్తంగా అధికారులతో వివరిస్తూ సర్వసభ్య సమావేశం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతర్గ%శీ% మండలంలో ఉన్న ప్రతి ఒక్క శాఖ అధికారులు మండల కేంద్రంలోని ఉండి పాలన అందించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రామగుండం నియోజకవర్గం అంతర్గా మండల కేంద్రాలలో నా పేరు చెప్పి అక్రమాలు చేసేవారిని ఉపేక్షించేది లేదనిఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అంతర్గాం మండల కేంద్ర%శీ%గా అక్రమ ఇసుక రవాణాపై ఎమ్మెల్యే మనిషిని నేను అని ఎవరు చెప్పినా కానీ ఉపేక్షించరాదని స్థానిక ఎమ్మార్వో, మైనింగ్ ఏడీ, ఎస్ఐలను ఆదేశించడం జరిగింది.అలాగే ప్రతి ఒక్క అధికారి మీడియా మిత్రులకు సహకరించాలని అధికారులను కోరారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గ ప్రజలకు సుపరిచిత పాలన అందించే దిశగా నేను అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే మక్కా అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మటలక్ష్మి మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ ఓ, ఎంపీటీసీలు, కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజుల్లో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి , మార్చి 01: (నినాదం న్యూస్ ):** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించి పెండింగ్ జీరో చేయాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారించి డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తుల డిస్పోజల్ పై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని, దీని కోసం మండలంలో రెవెన్యూ అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుందని , టీఎం 4,10,14,32 మొదలగు మాడ్యుల్స్ లలో ఉన్న సక్సెషన్, జిపిఏ/ఎస్.పీ.ఏ, భూ రికార్డుల అంశాలలో ఫిర్యాదులు, ఖాతా మేర్జింగ్ సంబంధిత దరఖాస్తులు తహసిల్దార్ స్థాయిలోరికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి సిబ్బంది అందించిన నివేదికల ప్రకారం తహసిల్దార్ సదరు దరఖాస్తులను ఆమోదం లేదా తిరస్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు తగిన కారణాలు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. టీఎం 7,16,20,22,26,33 మాడ్యుల్స్ లో ఉన్న నాలా (పాస్ బుక్ లేకుండా), భూ సేకరణ ఫిర్యాదులు, ఎన్.ఆర్.ఐ పోర్టల్, సంస్థల పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసులు, మిస్సింగ్ సర్వే నెంబర్, విస్తీర్ణ సవరింపు (5 లక్షల విలువ వరకు) మొదలగు దరఖాస్తులను తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో విచారించి నిర్వహించి నివేదికలతో రెవెన్యూ డివిజన్ అధికారికి పంపాలని, సదరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆ దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తులపై కారణాలను తెలియజేయా లని కలెక్టర్ పేర్కొన్నారు. కె%డ% ఎల్ ఫారం, టిఎం 3,4,15,23,24, 31, 33 మాడ్యుల్స్ లో ఉన్న మ్యూటేషన్,అసైన్ భూముల సక్సేషన్ (పిపిబి లేకుండా), ప్రొహిబిటెడ్ జాబితా ఆస్తుల సమస్యలు, పట్టా పాస్ పుస్తకం సెమీ అర్బన్ ల్యాండ్ పట్టా పాస్ పుస్తకం కోర్టు కేసులు, నాలా కన్వర్షన్, పట్టా పాస్ పుస్తకంలో సవరింపులు మొదలగు దరఖాస్తులపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, కె%డ%ఎల్ ఫారం దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, మిగిలిన మాడ్యూల్స్ దరఖాస్తులను తహాసిల్దారులు క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక అందించాలని, వాటి ఆధారంగా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి మండలంలో తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందానికి కేటాయించిన పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి 7 రోజుల్లో డిస్పోజ్ చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లే ముందు దరఖాస్తుదారులకు అవసరమైన డాక్యుమెంట్లతో సిద్ధంగా ఉండాలని సమాచారం అందించాలని అన్నారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల డిస్పోజల్ పురోగతి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, సంభందిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సినిమా నినాదం**

# పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.



## వైమానిక దళ
# ఆపరేషన్ ఆధారంగా ఆపరేషన్ వాలెంటైన్



తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ. పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా దాడిలో 40 మంది భారత సైనికులను పొట్టను పెట్టుకున్న ఉదంతం అందరికీ తెలిసినదే. దానికి ప్రతిగా భారత వైమానిక దళం పాకిస్థాన్లోని టెర్రరిస్ట్ క్యాంపులను విచ్ఛిన్నం చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా ఈ కథ ఆ సంఘటన ఆధారంగా తీసుకున్నదే. అయితే తెలుగులో ఇలాంటి యుద్ధ నేపథ్యం ఉన్న సినిమా రావటం ఇదే మొదటిసారి. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరం, ప్రేక్షకులకి నమ్మించే విధంగా కూడా ఉండాలి, అలాంటి సన్నివేశాలు కూడా చూపించగలగాలి. ఇవన్నీ కాకుండా దేశభక్తి అనే భావోద్వేగంతో పాటు మనుషుల మధ్య కూడా ఆ భావోద్వేగాలు కనిపించాలి. అప్పుడే ఈ తరహా సినిమాలు విజయం సాధిస్తాయి. ఇక ఈ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాకు వస్తే దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ తన పరిధి మేరకు చేసాడు అని చెప్పొచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న లోటుపాట్లు వున్నా తెలుగు సినిమాలో ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా తీయడం హర్షించదగ్గ విషయమే. ఇంతకుముందు హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' సినిమా కూడా ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా అవడం ఆసక్తికరం. ఇప్పుడు ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా కూడా అదే నేపథ్యంలో వచ్చింది. ఇందులో దేశభక్తి కనిపిస్తుంది కానీ సినిమాలో భావోద్వేగాలు అంతగా కనిపించవు, కొన్ని దగ్గర్ల మరీ గ్రాఫిక్స్ అని అర్థం అయిపోతుంది. ఇది వ్యాపారాత్మకంగా నడుస్తుందా నడవదా అన్న విషయాన్ని పక్కన పెడితే వరుణ్ తేజ్ లాంటి నటుడు ఇలాంటి సినిమాతో ముందుకు రావడం హర్షణీయం.

# కలియుగం పట్టణంలో...కొత్త తరం మూవీ



నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఆ నలుగురు సినిమాలో అప్పడాలు అమ్మి పెట్టడంలో నా గురువుగా ఆరేళ్ల వయసులోనే విశ్వ కార్తికేయ నాతో పాటు నటించాడని.. ఇప్పుడు హీరోగా నటించాడన్నారు. కొత్త పాయింట్‌తో ఈ చిత్రం రాబోతోందని అర్థం అవుతోందని.. కలియుగం పట్టణంలో అనే టైటిలే చాలా వినూత్నంగా ఉందన్నారు. మార్చి 22న ఈ చిత్రం రాబోతోందని.. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. 'కలియుగం పట్టణంలో టీజర్ నాకు చూపించారు. నాకు చాలా నచ్చింది. ఏదో చిన్న సినిమాలా అనుకున్నా.. కానీ హై స్టాండర్డ్‌లా అనిపించింది.విశ్వ కార్తికేయ, ఆయుషి జంట చక్కగా ఉంది. ఈ చిత్రం పెద్ద హిట్ ఇవ్వాలి. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలి.' అని అన్నారు. డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా కలియుగం పట్టణంలో సినిమాను ఆశీర్వదించడానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నా సినిమా టీంకు థాంక్స్. మిగతా విషయాలన్నీ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడతాను' అని అన్నారు.

## టోక్యోలో రష్మికకు
# అపూర్వ స్వాగతం



క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.